మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 105 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

**జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు మృతి**

**ఘటనపై తీవ్రంగా స్పందించిన సిఎం రేవంత్**

**తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**



హైదరాబాద్, (ప్రజా మంటలు): హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు మిగతా 2లో..

# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

హైదరాబాద్, (ప్రజా మంటలు): రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో మిగతా 2లో..



## నైనీ బ్లాక్‌లో వేగంగా బొగ్గు తవ్వకాలు



నాలుగు నెలల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశాలు

2లో..



## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మధ్యంతర బెయిల్, సిబిఐ అరెస్ట్‌ను సవాలు చేస్తూ దాఖలైన కేజ్రీవాల్ పిటిషన్‌లపై ఢిల్లీ హైకోర్టు బుధవారం తీర్పు రిజర్వ్ చేసింది. సిబిఐ అరెస్ట్‌ను సవాలు చేయడమే కాకుండా, ఈ కేసులో బెయిల్ జారీ చేయాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. మొహరం సందర్భంగా సెలవు అయినప్పటికీ.. ఇరు పక్షాల వాదనలను విన్న జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణన్ తీర్పును రిజర్వ్ చేశారు. గ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు జులై 29కి జాబితా చేసింది.

## పాలీట్రిక్స్

ట్రాఫిక్ చలానాలతో
పోలీసులు యమ బిజీ,
రోడ్ల మీద గుంతలతో
ప్రయాణికులు గజిబిజి !

తాగి బండి నడిపితే
వేస్తారోయ్ పెద్ద పిడి,
పర్మిట్ రూం జోలికెళితే
పడుతుందోయ్ గండి !

\- న్యాలకంటి నారాయణ
9346200066

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- రూపాయి..రూపాయి పోగుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నాం
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా...హామీల అమలుకు కృషి
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు.



## కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

**ఎల్లంపేటలో భూమిపూజ చేసిన ఈటెల**



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఉత్తరాదిన ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని తెలంగాణలో అందులోనూ హైదరాబాద్ లో నిర్మించబోతున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ ఆలయాన్ని పోలి ఉండేలా ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో బుధవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య, కమల్ నారాయణదాసు మహారాజ్ లు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ ఏసీబీ బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన కేదార్ నాథ్ ఆలయాన్ని ఇక్కడ నిర్మించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. చార్ థామ్ యాత్రకు వెళ్లేందుకు వీలుకాని వారెవరైనా ఇక్కడ నిర్మించబోతున్న కేదార్నాథ్ ఆలయాన్ని దర్శించుకోవచ్చని అన్నారు.


## గందరగోళంగా రుణమాఫీ గైడ్‌లైన్స్

మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



8లో..

## ప్రజా నాడి




## కర్నాటకలో ఇక లోకల్స్‌కు ఉద్యోగాల్లో ప్రాధాన్యం

బెంగళూరు,జూలై17 (ప్రజా మంటలు): ప్రైవేట్ రంగంలో స్థానికులకే ఉద్యోగాలు తప్పనిసరి చేస్తూ కర్నాటక ప్రభుత్వం కొత్త బిల్లు ఆమోదించింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎక్స్ లో దీనికి సంబంధించి ఓ పోస్ట్ పెట్టారు. దాని ప్రకారం ప్రైవేట్ పరిశ్రమల్లోని గ్రూప్ సి,డి గ్రేడ్ ఉద్యోగాలు నూటికి నూరు శాతం కన్నడిగులనే నియమించాలని మంత్రి వర్గం సోమవారం బిల్లును ఆమోదించిందని పేర్కొంది. ఇదే పద్ధతి అయితే సిద్దరామయ్య పోస్ట్ పై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో ఆయన తర్వాత దానిని తొలగించారు. ఆ తర్వాత మరో సవరణ ట్వీట్ చేశారు. కన్నడిగులకు కోటా గురించి పేర్కొన్నారు.కర్నాటక బిల్లు వల్ల కర్నాటకలో ఐటి సంస్థలతో సహా వివిధ పరిశ్రమలు, కర్మాగారాల్లో ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు తగ్గిపోనున్నాయని తెలుస్తోంది. కర్నాటకలో జన్మించి 15 ఏళ్లుగా నివసిస్తున్న వారిని, కన్నడ భాష మాట్లాడటం, చదవడం, రాయడం తెలిసిన వారినే స్థానికులుగా గుర్తించనున్నారు. అంతేగాక రాష్ట్ర నోడల్ ఏజెన్సీ నిర్వహించే అర్హత పరీక్షల్లో నెగ్గిన వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారు.

## మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి**



గడ్చిరోలి,జూలై17 (ప్రజా మంటలు): మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ సరిహద్దులోని వండోలి గ్రామం సమీపంలో 12 నుంచి 15మంది మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో ఉదయం 10గంటల సమయంలో డిప్యూటీ ఎస్పీ సారథ్యంలో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య మధ్యాహ్నం మొదలైన భీకర కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయని పోలీసు అధికారులు తెలిపారు. దాదాపు ఆరు గంటల పాటు కాల్పులు జరగ్గా.. ఇప్పటివరకు 12మంది మృతదేహాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే, మూడు ఏకే-47 తుపాకీలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిపాగడ్ దళం ఇంఛార్జి డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఉన్నట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. మిగతా మృతదేహాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో ఇద్దరు తెలుగువాళ్లు ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఈ కాల్పుల్లో ఒక జవాన్‌కు బుల్లెట్ గాయాలు కాగా.. చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు.

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము



8లో..

మొదటి పేజీ తరువాయి

## రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా
ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ.2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పొగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే హామీలు అమలు చేస్తున్నాం. కానీ, అనుకున్నంత ప్రచారం క్షేత్రస్థాయిలో జరగట్లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరిస్తూ రైతులు, ప్రజల హృదయాలు గెలవాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## నగరంలో వీధి కుక్కల స్త్వైరవిహారం

పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. జిహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల దాడిలో మరో బాలుడు బలియ్యాడు. మంగళవారం సాయంత్రం రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి పీక్కుతిన్నాయి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో చోటుచేసుకుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబంతో పాటు కాలనీలో విషాదం నెలకొంది. .జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయని?అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వీధికుక్కలు రెచ్చిపోతున్నాయని మండిపడుతున్నారు. హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకు పోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండె లవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు. భవిష్యత్‌లో ఇలాం టివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశువైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు. ఇలాంటి ఘటనల్లో ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధా నాలు అవలంబించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని సిఎం తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటు చికిత్స మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జగిత్యాలలో కూడా ఇలాంటి దుర్ఘటన జరిగింది. బీర్పూర్ మండలం మంగెలలో ఇంటి బయట ఆడుకుంటున్న దేవేందర్ అనే ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. తీవ్రంగా గాయపరిచింది. వెంటనే కుటుంబసభ్యులు దేవందర్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఓ చిన్నారిని చూసి కుక్క పరుగెతుకొని వచ్చింది. అయితే ఆ చిన్నారి వేరే వైపునకు పరుగెత్తింది. ఇంతలో ఓ బండిపై ఉన్న దేవందర్ కిందికి దిగి వెళ్లి పోసాగాడు. అంతే అక్కడే ఉన్న కుక్క దేవందర్‌పై అటాక్ చేసింది.

## ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన

### అమిత్‌షాతో మాత్రమే చర్చలు

న్యూఢిల్లీ,జూలై17 (ప్రజా మంటలు): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉదయం సీఎం అధికారిక నివాసం(1, జన్‌పథ్)లో పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడించారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని చంద్రబాబు తెలిపారు. 2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పి, అస్థిరమైన అప్పులను వివరిస్తూ విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలను అమిత్ షాకు వివరించానని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏపీలో ఎన్డీఏకు అనుకూలంగా తీర్పునిచ్చారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెడతాయని చంద్రబాబు ట్వీట్ చేశారు. పర్యటనలో సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కే. రామ్మోహన్ నాయుడు,



పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని చిన్ని తదితరులు ఉన్నారు. కాగా.. జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు. అయితే చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం కలుస్తారంటూ వార్తలు వచ్చాయి. నిర్మలతో భేటీ ఏమీ లేదని అధికారులు వెల్లడించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన కేవలం కొన్ని గంటలు మాత్రమే సాగింది.

## నైనీ బ్లాక్‌లో వేగంగా బొగ్గు తవ్వకాలు

### నాలుగు నెలల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలి

### అధికారులకు డిప్యూటి సిఎం భట్టి ఆదేశాలు

హైదరాబాద్, (ప్రజా మంటలు): సింగరేణి సంస్థకు ఒడిశాలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. నాలుగు నెలల్లో గని నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశర చేశారు. బుధవారం సచివాలయంలో ఇంధన శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నైనీ బొగ్గు బ్లాక్‌పై చర్చించారు. సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్ఠను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కోరారు. ఒడిశా రాష్ట్ర అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని సింగరేణి సంస్థను ఆదేశించారు. నైనీ బ్లాక్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి. వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి. హైటెన్షన్ విద్యుత్తు లైన్‌ను వెంటనే నిర్మించే విధంగా ఒడిశా విద్యుత్ శాఖతో సంప్రదిస్తూ ముందుకు సాగాలి. పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్‌పీడీఏసీ మీటింగ్‌ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలి. 2015లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయించినప్పటికీ గత ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి సింగరేణిపై ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా నేను స్వయంగా ఒడిశా వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించాను' అని భట్టి విక్రమార్క తెలిపారు. సమావేశంలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది అక్టోబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

## అజిత్ పవార్‌కు గట్టి ఎదురుదెబ్బ

### నలుగురు ఎన్సీపి నేతలు పార్టీకి గుడ్‌బై

### అనేకులు మళ్లీ పవార్ గూటికి చేరేందుకు యత్నం

ముంబయి,జూలై17 (ప్రజా మంటలు): మరికొద్ది మాసాల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నవేళ.. అజిత్ పవార్ సారథ్యంలో ఎన్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు పింప్రీ చించ్వాడ్ యూనిట్ చీఫ్ అజిత్ గవాహనేతో పాటు యష్ సానే, రాహుల్ బోంస్లే, పంకజ్ బాలేఖర్లు బుధవారం రాజీనామా చేశారు. అయితే వీరంతా వచ్చే వారం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కుండువా కప్పుకోనున్నారనే తెలుస్తుంది. మరోవైపు అజిత్ పవర్ పార్టీలోని పలువురు నేతలు తమ శిబిరంతో సంప్రదింపులు జరుపుతున్నారంటూ శరద్ పవార్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇక భోసారి అసెంబ్లీ టికెట్ కోసం అజిత్ గవాహనే ప్రయత్నించారు. కానీ ఆయనకు టికెట్ కేటాయించేందు అజిత్ పవార్ నిరాకరించారు. దీంతో ఆయన రాజీనామా చేశారనే ఓ ప్రచారం అయితే నడుస్తుంది. అదీకాక సదరు అసెంబ్లీ స్థానం నుంచి గత రెండు పర్యాయాలు బీజేపీ అభ్యర్థి మహేశ్ లంగ్డే విజయం సాధిస్తు వస్తున్నారు. అయితే మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలో ఉంది. ఈ కూటమిలో శివసేన (శిండే), బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలు ఉన్నాయి. దీంతో మరోసారి మహేశ్ లంగ్డేకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించే అవకాశాలున్నాయి. అదీకాక ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సైతం ఈ కూటమి కొన్ని సీట్లను మాత్రమే గెలుచుకుంది. చివరకు బారామతి నుంచి ఎన్సీపీ (శరద్ పవార్) అభ్యర్థిగా సుప్రియా సులే బరిలో దిగారు. ఆమెకు ప్రత్యర్థిగా అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేశారు. కానీ విజయం మాత్రం సుప్రియా సులేను వరించింది. అలాంటి పరిస్థితుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మహాయుతి కూటమికి ప్రజల ఏ మేరకు విశ్వసిస్తారనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర కేబినెట్‌లో సహాయ మంత్రి పదవి అజిత్ పవార్ పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎంపీకి కేటాయించేందుకు మోదీ సుముఖత వ్యక్తం చేశారు. కానీ ఆ పదవి తీసుకునేందుకు అజిత్ పవార్ ససేమేరా అన్నారు. అయితే సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపి.. తద్వారా మోదీ కేబినెట్‌లో ఆమెకు కీలక మంత్రి కేటాయించే లక్ష్యంతో అజిత్ పవార్ పావులు కదుపుతున్నా రని సమాచారం. ఇక సునేత్రకు రాజ్యసభ సీటు కేటాయింపుపై ఆ పార్టీలోని కీలక నేత, మంత్రి చగన్ భుజబల్ సైతం తీవ్ర అసహనం తో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సైతం ఆ పార్టీకి రాజీనామా చేసి.. శరద్ పవార్ పార్టీలో చేసే అవకాశాలు బలంగా ఉన్నాయి. అయితే శరద్ పవార్‌తో చగన్ భుజబల్ మంగళవారం భేటీ కావడం గమనార్హం. దీంతో ఆయన సైతం అజిత్ పార్టీకి రాజీనామా చేయడం ఖాయమనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతుంది.

## వైసిపి పాలనలో బూ ఆక్రమణలు..కబ్జాలు

- అటవీ, దేవాదాయ భూములను మింగిన నేతలు
- శ్వేతపత్రంతో నిజాలను వెల్లడించిన బాబు
- బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్



విజయవాడ,జూలై17 (ప్రజా మంటలు): వైసీపీ పాలనలో భూ ఆక్రమణలు ,కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన శ్వేతపత్రం వాస్తవాలను తెలియజేసిందని ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. వైసీపీ నాయకులు మూడు రాజధానులని మభ్య పెట్టి మూడు ప్రాంతాలలో అన్ని రకాల భూముల దోపిడీ చేశారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రభుత్వ, అటవీ, దేవాలయ మరియు ప్రజల స్వార్జిత భూములు కబ్జాదారుల కోరల్లో చిక్కుకున్నాయన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... భూ కబ్జాదారుల ఆలన పాలనలో వైసీపీ పాలన సాగిందని విమర్శించారు. నీతి అయోగ్ డ్రాఫ్ట్ సూచనలను పక్కదోవ పట్టిస్తూ జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తేవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారన్నారు. ప్రజల, ప్రభుత్వ భూముల రక్షణ కోసం ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనను ఆహ్వానిస్తున్నానన్నారు. వైసీపీ పాలనలో లక్షల ఎకరాల పేదల డీకే భూముల దోపిడీకి తెరలేపారని.. దీనిపైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. చుక్కల భూములు 22ఏ క్రింద చూపుతూ వాస్తవ యాజమాన్య హక్కులున్న రైతులకు, ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమస్య పరిష్కారం సత్వరం అవసరమన్నారు. చుక్కల భూముల సమస్య ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి చిత్తూరు జిల్లా వరకు చాల ఎక్కువ ఉందని తెలిపారు. గత అయిదు సంవత్సరాలలో రాష్ట్రంలో వేలది ఎకరాలకుపైగా దేవాలయాల భూముల రికార్డులు తారుమారు చేశారని చెప్పారు. సింహాచలం దేవాలయ భూములను అన్యాక్రాంతం చేశారన్నారు. సింహాచలం దేవాలయ గెస్ట్ హౌస్‌లో తమిళనాడు నుంచి వచ్చిన కార్తీక్ సుందర రాజన్ అనే వ్యక్తి దేవాలయల భూముల రికార్డులను తారుమారు చేసిన ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అన్నవరం, ఇంద్రకీలాద్రి దేవాలయాల భూముల అక్రమణ, కబ్జాదారుల కోరల్లో చిక్కుకుని ఉన్నాయన్నారు. తిరుపతిలోని హాదిరాం మఠం భూములు గందరగోళం అయ్యాయని బీజేపీ నేత వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి దేవాలయం భూముల రికార్డులను పరిశీలించి కబ్జాలకు గురైన, అన్యాక్రాంతమైన భూములను వెనక్కి తేవాల్సి ఉందన్నారు. పేదలకు ఇండ్ల పట్టాలని రాజమండ్రి ఆవ భూములు, కాకినాడ మడ అడవుల అక్రమాలు మాదిరిగానే రాష్ట్రం మొత్తం జరిగిన వైసీపీ అవినీతి చిట్టా బయట పెట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. నాడు వైసీపీ ప్రజాప్రతినిధులు బెదిరింపులతో విశాఖపట్నంలో భూముల డెవలప్మెంట్ అగ్రిమెంట్లపైన తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కోస్తాలో ఒంగోలులో దొంగ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, విజయవాడ, గుంటూరులో ప్రైవేట్ ఆస్తులు కబ్జాలు, నెల్లూరులో క్వార్ట్జ్, సిల్లికా సంపదను దోచేశారని తెలిపారు. రాయలసీమలో ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములు అస్మదీయులకు జగన్ కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అయిదు సంవత్సరాలుగా ప్రకాశం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో గ్రానైట్ క్వారీలను చిన్నాభిన్నం చేశారన్నారు. జగన్ స్వంత జిల్లా కడపలో లో బెరైటీస్, సున్నపు రాయి త్రవ్వకాల అక్రమాలు ఆకాశాన్ని తాకాయన్నారు. సహజ వనరులతో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని పక్కన పెట్టి అనుయాయులకు సర్వ సంతర్పణ చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీ ఆఫీసుల కోసమని జిల్లాకొక ప్యాలెస్ నిర్మాణం కోసం అక్రమ భూ కేటాయింపులు చేసి దేశంలో రాజకీయ పార్టీ ఆఫీసుల నిర్మాణంలో అవినీతి రికార్డు సృష్టించిన జగన్.. వైసీపీ పార్టీ ఆఫీసులు కట్టుకోవడం తప్పు కాదు, ప్రభుత్వ భూములను కేటాయించిన తీరు చూస్తే రాచరిక విధానం ప్రతిబింబిస్తుందని లంకా దినకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# తిరుమలపై ప్రత్యేక దృష్టి

**పవిత్రతను కాపాడేలా చర్యలు**

**సమర్థులైన అధికారుల నియామకం**

**త్వరలోనే పాలకమండలి కోసం కసరత్తు**



తిరుమల,జూలై17 (ప్రజా మంటలు): తిరుమల పవిత్రతను కాపాడుతూ..భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా టీటీడీ ప్రక్షాళన దిశగాచంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల ఆలయ ప్రతిష్ఠ మంటగలిపారని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికారులను మార్చివేస్తోంది. ఇప్పటికే ఈవోగా శ్యామలారావును నియమించగా..ఇప్పుడు జేఈవోగా వెంకయ్య చౌదరిని నియమించింది.ఒక టిటిడి ఛైర్మన్‌తో పాటు, పాలకమండలిని నియమించాల్సి ఉంది. పూర్తి ఆధ్యాత్మికతతో పాటు, అభివృద్ధికి సహకరించే వారిక ఇస్థానం కల్పించే అవకాశం ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానములను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా సీఎం చంద్రబాబు నడుం బిగించారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలకు కేంద్రంగా టిటీడీని మార్చేశారని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. అందుకే ఎలాంటి రాజకీయాలతో సంబంధం లేని సీనియర్, సిన్సియర్ అధికారులకు కీలక పదవుల్లో పోస్టింగ్ ఇస్తోంది. తిరుమలకు గత వైభవం తీసుకుని రావడంతోపాటు..కేవలం ఆధ్యాత్మిక వాతావరణం తప్ప ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా తిరుమల కొండలకు పూర్వస్థితిని తీసుకురావాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఈవో ధర్మారెడ్డిని తొలగించింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలారావును నియమించింది. ఆయన్ను కేంద్ర సర్వీసుల నుంచి డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి రప్పించి కీలకమైన పదవిని కట్టబెట్టింది. గతంలోనూ ఆయన తిరుమల ఈవోగా పనిచేసిన అనుభవం ఉంది. ఇప్పుడు మరో కీలకమైన జేఈవో పోస్టులో సైతం చిరుమామిళ్ల వెంకయ్య చౌదరిని నియమించారు. ఈయన కూడా కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పై తీసుకొచ్చారు. చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి మంచి సమర్థవంతమైన అధికారిగా పేరుంది. ప్రస్తుతం కేంద్ర,ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని కష్టమ్స్ కమిషనరేట్ పరిధిలోని విజయవాడశాఖ కమిషనర్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఆయన్ను డిప్యూటేషన్ పై ఏపీకి పంపాలన్న రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించింది. డిప్యూటేషన్‌పై మూడేళ్లపాటు పంపేందుకు అంగీకరించింది. దీంతో ఆయన్న తితిదే జేఈవోగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో ఆయనకు ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా ఎండీగా పనిచేసిన అనుభం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగానే తిరుమల ప్రక్షాళన దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈవోగా శ్యామలారావు బాధ్యతలు చేపట్టిన వెంటనే దళారుల ఆగడాల ఆటకట్టించారు. విజిలెన్స్ విభాగాన్ని బలోపేతం చేశారు. ఎక్కడికక్కడ దాడులు చేసి దళారులు పారిపోయేలా చేశారు. భక్తులను దోచుకుంటున్న ఉద్యోగులను హెచ్చరించారు. వ్యాపారులను అదుపు చేయడంతోపాటు...సామాన్య భక్తులు స్వామివారిని



దర్శించు కునేలా మార్పులు, చేర్పులు చేపట్టారు. కాలినడక భక్తులకు సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడంతో పాటు...వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు అన్నీ తెరిపించి భక్తులు వేచి ఉండేలా ఏర్పాట్లు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో క్యూ కాంప్లెక్స్‌లో భక్తులు వేచి ఉంచితే వారికి ప్రసాదం, పాలు, టీ వంటి అదనపు సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని....ఉచిత దర్శనం భక్తులను గంటల తరబడి కిలోమీటర్ల పొడవునా క్యూలైన్లలోనే వేచి ఉంచేలా చేశారు. ఇప్పుడు సర్వదర్శనం భక్తులందరినీ క్యూకాంప్లెక్స్‌లోకి అనుమతిస్తున్నారు. గతంలో మాదిరిగా అక్కడ స్వామివారి ప్రసాదం, చిన్నపిల్లలకు పాలు అందిస్తున్నారు. టిక్కెట్లు జారీ, గదుల కేటాయింపులోనూ పెనుమార్పులు తీసుకురానున్నారు. వేలకోట్ల రూపాయల ఆస్తులు, కోట్లాది మంది హిందువుల మనోభావాలతో తిరుమల ఆలయం ముడిపడి ఉండటంతో గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలోనే తిరుమల ఈవోగా ఐఏఎస్‌స్థాయి అధికారిని నియమించడం జరిగింది. అయితే వైసీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మారెడ్డి కోసం ఆ స్థాయిని మళ్లీ తగ్గించింది. తిరుమలకు ఈవో సహా ఇద్దరు జేఈలు ఉండగా....వారిని తిరుపతికే పరిమితం చేసింది. చంద్రబాబు తిరిగి అధికారం చేపట్టడంతో ఈవోగా మళ్లీ ఐఏఎస్ అధికారినే నియమించారు. జేఈవోగానూ ఐఆర్ఎస్ అధికారిని తీసుకువచ్చారు. వీరిరువురూ తిరుమలలోనే పనిచేయనున్నారు. ఇకపోతే మళ్లీ పూర్వ వైభవం రావాలని భక్తులు కూడా కోరుకుంటున్నారు.

# నెల్లూరులో రొట్టెల పండగ సందడి

## నేడు గంధం కోసం ప్రత్యేక ఏర్పాట్లు



నెల్లూరు,జూలై17 (ప్రజా మంటలు): మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన నెల్లూరు భార షాహిద్ దర్గా రొట్టెల పండుగ సందడి నెలకొంది. పండుగకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు . ప్రతి సంవత్సరం మోహరం తరువాత రోజు రొట్టెల పండుగను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 18 నుంచి ఈనెల 21 వరకు పండుగ జరగ నుంది. పండుగలో అత్యంత ముఖ్యమైన గంధం ఈనెల 18 న జరుగనుంది. గంధంకి సంభందించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.. బారా షాహిద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. మాములుగా మోహారం తరువాత రోజు నుంచి పండుగ ప్రారంభం అవుతుంది. అయితే ప్రతి ఏడాది ఒక రోజు ముందు నుంచే భక్తులు తాకిడి అధికంగా ఉంటుంది. ఈ ఏడాది సైతం పండుగకు ఒక రోజు ముందు నుంచే వేలాది మంది భక్తులు బారా షాహిద్ దర్గాకు తరలి వస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన పండుగకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దర్గా ప్రాంగణం మొత్తం రంగు రంగుల విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వర్ణాల చెరువులో భక్తులు రొట్టెలు వదులు కునేందుకు వీలుగా ప్రత్యేక ప్లాట్ ఫామ్ లు సిద్ధం చేశారు. పండుగకు వచ్చే భక్తులకు మంచి నీరు, భోజనం, పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. కోర్కెలు తీర్చాలని కోరుతూ అనేక రకాల రొట్టెలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఏ కోర్కె కోరుకుంటే ఆ రొట్టె తీసుకుంటారు. కోర్కె తీరిన వారు వచ్చే ఏడాది పండుగ నాడు తిరిగి చెల్లిస్తారు. ఎవరికైతే ఆ రొట్టె కావాలో వారు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పండుగ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడ ఏ రొట్టె అందుబాటులో ఉందో తెలిసేలా స్వర్ణాల చెరువులో ప్రత్యేక ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. బారా షాహిద్ దర్గా రొ÷-టటెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగురు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు తగ్గట్టు గానే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పండుగను విజయ వంతం చేసేందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. రొట్టల పండుగకు పది లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారనే అంచనాలతో ఆ దిశగా ఏర్పాట్లు చేశారు.

# ఢిల్లీకి చక్కర్లతోనే సరిపోతోంది

## చంద్రబాబుపై షర్మిల విమర్శలు



అమరావతి,జూలై 17 (ప్రజా మంటలు): అయిననూ పోయి రావలె హస్తినకు అన్నట్లుంది ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమిలో పెద్దన్న పాత్రగా, ఢిల్లీలో చక్రం తిప్పాల్సిన తమరు..ఢిల్లీ చుట్టూ ఎందుకు చక్కర్లు కొడుతున్నట్లు అని ప్రశ్నించారు. ముక్కుపిండి విభజన సమస్యలపై పట్టుబట్టాల్సింది పోయి ? బీజేపీ పెద్దలకు జీ హుజూర్ అంటూ సలాంలు ఎందుకు కొడుతున్నారని నిలదీశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏర్పడి నెల రోజులు దాటినా.. మోడీతో గానీ ,ఇతర మంత్రులతో గానీ ఒక్క హామీ మీద ఎందుకు ప్రకటన చేయించలేక పోయారని ఏపీసీసీ చీఫ్ అడిగారు. గెలిచిన రోజు నుంచి నాలుగుసార్లు ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్ర ప్రయోజనాలపై ఒక్క ప్రకటన అయినా వచ్చిందా అని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉండదు అని కేంద్ర పెద్దలతో చెప్పించ గలిగారా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్ కి నిధులపై స్పష్టత ఇచ్చారా ? రాజధాని నిర్మాణం పై కేంద్రం ఇచ్చే సహాయం ఏంటో చెప్పగలిగారా ? ఒడ్డు దాటేదాకా ఓడ మల్లన్న.. దాటక బోడి మల్లన్న ఇదే బీజేపీ సిద్ధాంతం. బాబు గారు ఇప్పటికైనా కళ్లు తెరవడం మంచింది. మరోసారి రాష్ట్ర ప్రజల మనోభావాలతో బీజేపీ ఆటలు అడుకుంటుంది అని గుర్తిస్తే మంచిదని అంటూ వైఎస్ షర్మిల హితవుపలికారు. కాగా...మరోసారి హస్తినకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్రమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి కేంద్రమంత్రికి వివరించారు.

# తిరుపతి చేరుకున్న నితిన్ గడ్కరీ

## రాష్ట్ర రోడ్డలపై అధికారులతో సమీక్ష



తిరుమల,జూలై17 (ప్రజా మంటలు): రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం లభించింది. ఏపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే తదితరులు ఆయనకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు వీఐపీ లాంజ్‌లో ఆంధ్రప్రదేశ్ జాతీయ రహదారులు, హైవే ప్రాజెక్టులు, రాష్ట్ర రహదారుల పరిస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాజధాని అమరావతిని ఏపీలోని ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాలతో అనుసంధానించే పలు రహదారుల ప్రాజెక్టులకు ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. 189 కి.మీ. పొడవైన అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు సహా కీలక ప్రాజెక్టులపై రాష్ట్ర మంత్రి జనార్దన్ రెడ్డి, అధికారులతో కేంద్ర మంత్రి మాట్లాడినట్లు సమాచారం. అలాగే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమనూరు వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటు సహా రాష్ట్రంలోని రోడ్లు, రహదారుల పరిస్థితిపై కేంద్ర మంత్రి అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. సమీక్ష అనంతరం మదనపల్లెలో సత్సంగ్ ఫౌండేషన్‌కు నితిన్ గడ్కరీ హెలికాప్టర్‌లో బయలుదేరారు. రాత్రి తిరుమల చేరుకుని, గురువారం ఉదయం ప్రాతఃకాల సమయంలో స్వామివారిని ఆయన దర్శించుకోనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన తిరుగు ప్రయాణం చేయనున్నారు.

# ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన

హైదరాబాద్, జూలై17 (ప్రజా మంటలు): రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. నిన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ప్రాంతం ఈ రోజు బలహీనపడినట్లు తెలిపింది. రుతుపవన ద్రోణి ఈరోజు జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం తూర్పు ప్రాంతం గుండా మధ్య బంగాళాఖాతం వరకు పయనిస్తూ సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మరో అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

# మూసీని ప్రక్షాళన చేయాల్సిందే

## 20న చర్చా గోష్టిని పెట్టిన సిపిఎం

భువనగిరి, జూలై17 (ప్రజా మంటలు): మూసీని ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల రైతాంగానికి సాగునీరు అందిస్తున్న మూసీని ప్రక్షాళన చేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని ఈనెల 20వ తేదీన సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే చర్చా గోష్టిని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంత రైతాంగం, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆయనతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు ముత్యాలు, లావుడ్య రాజు, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వాతలు పెట్టినా బుద్ది రాలేదు

**11 సీట్లు కూడా ఇచ్చినందుకు ప్రజల్లో బాధ**

**పోలవరం పూర్తి చేయడంలో కోసం బాబు తపన**

**జగన్ తీరుపై మండిపడ్డ బుద్దా వెంకన్న**

విజయవాడ,జూలై17 (ప్రజా మంటలు): ప్రజలు వాతలు పెట్టినా ఇంకా జగన్‌కు బుద్ధి రాలేదని తెలుగుదేశం సీనియర్ నేత బుద్దా వెంకన్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని కి శ్వేత పత్రం అంటే ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. బుధవారం ఆయన విజయవాడ లో మీడియాతో మాట్లాడుతూ.. ఎప్పుడైనా వైసీపీ వాళ్లు శ్వేత పత్రాలు విడుదల చేశారా? అని నిలదీశారు. సీఎం చంద్రబాబు పోలవరం వెళ్లడం తప్ప పోలవరం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఆయన పర్యటన చేస్తున్నారని, వైసీపీ పరిపాలన ఎలా చేశారో చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు. వైసీపీ వాళ్ళ దొంగతనాలు ఎక్కడ బయటపడతాయోనని భయపడి ప్రెస్ మీట్‌లు పెడుతున్నారని బుద్దా వెంకన్న విమర్శించారు. చంద్రబాబు సీఎం అవ్వగానే పెంచిన పింఛన్లు అందించారని.. అదే జగన్ ముఖ్యమంత్రి అవ్వగానే ప్రజావేదిక కూల్చారని ఎద్దేవా చేశారు. అసలు చెత్త పన్ను వేసింది ఎవరు?.. జగన్ ఐదు సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని చెత్త గా మార్చేశారని.. చంద్రబాబు ఆ చెత్తంతా క్లీన్ చేస్తున్నారని, 35 రోజుల్లోనే ఆ చెత్త అంత క్లీన్ అయిపోతుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని ఎప్పుడైనా జగన్ ఢిల్లీ వెళ్ళినప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశారా? అని నిలదీశారు. దోచుకున్న లక్షల కోట్లతో సోషల్ మీడియాని నడిపిస్తున్నారని, ఆ డబ్బులతో సోషల్ మీడియాతో కూటమి నేతలపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పార్టీని అసహ్యించుకుంటున్నారని, ఆ 11 సీట్లు ఎందుకు ఇచ్చామా అని ప్రజలు ఆలోచిస్తున్నారని, పూర్తిగా భూస్థాపితం చేస్తే బాగుండనని అనుకుంటున్నారన్నారు. పేర్ని నాని బందర్‌ను ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఇప్పటివరకు పోర్టు అనేది పూర్తి చేయలేదని విమర్శించారు. చంద్రబాబు పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తారన్నారు. మచిలీపట్నానికి రూ. 70వేల కోట్లతో బీపీసీఎల్ గ్గి÷నైరీ తీసుకొస్తున్నారని, ఇక జగన్ అధికారంలోకి రావడం కలే అన్నారు. చంద్రబాబుకు మరో అవకాశం వచ్చినట్లు, వైసీపీకి కూడా మళ్లీ అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రెక్కల కష్టంతో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, బాబును ప్రజలు నమ్మారు కాబట్టి అధికారంలోకి వచ్చామని బుద్దా వెంకన్న అన్నారు. జగన్మోహన్



రెడ్డిని ప్రజలు మరోసారి నమ్మే అవకాశమే లేదన్నారు. వైసీపీ నేతలు కాజేసిన డబ్బు గురించి ప్రజలకు చెప్పడం తప్పా? అని ప్రశ్నించారు. జగన్ భవంతుళ్ళో ఉండొచ్చు కానీ, పేదవాళ్లు సొంత నివాసాల్లో ఉండకూడదా? అని నిలదీశారు. టిడ్కో ఇళ్లు జగన్ ఎందుకు పూర్తి చేయలేకపోయారు. గాలి మాటలు చెప్పడం వైసీపీ నేతలు మనుకోవాలన్నారు. 2024 నుంచి 2029 కాలంలో రాష్ట్రం పరుగులు పెడుతుందని, అసలు రాష్ట్రంలో ఎన్ని శాఖలు ఉన్నాయో జగన్మోహన్ రెడ్డికి తెలుసా?.. ఇప్పటికే ప్రజలు ఓటు రూపంతో వైసీపీ నేతలకు వాతలు పెట్టారని, నిజంగా కొలిమిలో కడ్డీ పెట్టి వాత పెట్టే దాకా తెచ్చుకోవద్దని బుద్దా వెంకన్న హతవుపలికారు.

# కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ !

ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ వెళుతున్న కారణంగా కాంగ్రెస్ మెల్లగా పట్టాలకు ఎక్కుతోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోంది. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీని ఎట్టకేలకు పట్టాలకు ఎక్కిస్తున్నారు. అలాగే మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్గ శతృత్వం లేకుండా మంత్రులంతా కలసి నడుస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లుగా ముందుకు సాగుతున్నారు. రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలకు నేడు ఖాతాల్లో జమ కానున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమామీ నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురుదాడి తో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్ములకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం. పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడిం చారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాపీ చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ ..ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొంది. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ లాగా డంబాచారాలకు పోవడం లేదు. అదేపనిగా ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ ÷-రమంలో బిఆర్ఎస్ డొల్ల బయటపడడంతో ఎ మ్మెల్యేలు కూడా ఇక పార్టీలో ఉండి లాభం లేదన్న రీతిలొఓ ఆలోచన చేస్తున్నారు. అందుకే బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఒకకొక్కరుగా అధికార కాంగ్రెస్‌లోకి జారుకుంటున్నారు. దీంతో ఆ పార్టీ తట్టుకోలేక పోతున్నది. ఉన్న నలుగురు రాజ్యసభ ఎంపిలను కూడా బిజెపికి అప్పగించే పనిలో బిఆర్ఎస్ ఉన్నట్లు వార్తలు గుప్పుమంటు న్నాయి. అవసరాల కోసం బిఆర్ఎస్ ఏమైనా చేస్తుందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ చేరికలతో కళకళలాడుతోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా పార్టీకి ఎనలేని జోష్ వచ్చింది.. మునుపటిలా కొట్లాటల్లేవ్.. నేతలంతా ఒక్కటై కలిసిమెలిసి.. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్‌ను,బిఆర్ఎస్‌ను ఎదగకుండా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్‌కు చెందిన కీలక నేతలను,ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ ముందుకెళ్తున్నారు. అయితే చేరికలతో జగిత్యాల నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కొంత బెట్టుసరి ప్రదర్శించారు. నిజంగానే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకోబోతున్నారనే ప్రచారం సాగింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతో పాటు కేసీ. వేణుగోపాల్‌ను కూడా కలిసి.. చర్చించారు. అంతేకాదు.. మునుపటితో పోలిస్తే కాంగ్రెస్‌కు చాలా గ్రాఫ్ పెరిగిందని కూడా చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఆశ్చర్యపడేలా చేరికలు ఉంటాయని కూడా చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే కాంగ్రెస్‌లో కుమ్ములాటలు తగ్గాయ్.. అసంతృప్తులు కూడా తగ్గారు.. ఇక చేరికల తర్వాత పరిస్థితి ఎలా ఉంటుంది..? పార్టీలో ఉన్న సీనియర్లు, సిట్టింగ్‌లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు.. అనేది వేచి చూడాల్సిందే మరి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వెనుకబాటు, వివక్షతకు గురైందని, స్వరాష్ట్రం సాధించుకున్నాకనే సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింతగా వివక్షకు గురయ్యిందని, ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణను అగ్రరాష్ట్రంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారని అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం చెప్పుకుంటున్నారు. దీనిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్, బిజెపి నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో ఉనికి కోసం విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. దేశమంతా తెలంగాణ వైపు చూస్తుందని తెలిపారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధిపొందే విధంగా సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవు తున్నాయన్నారు.




## అబద్దం వెనుక



" నాన్న ఈ రోజు స్మార్ట్ ఫోన్ కొనిస్తారని చెప్పారు " అన్నాడు తొమ్మిదవ తరగతి చదువుతున్నలితీష్.

"లితీష్, చదువుకొనే వయసులో ఎందుకురా, స్మార్ట్ ఫోన్ ఉంటే నీచదువు, ఆరోగ్యం దెబ్బ తింటుందని ఆలోచిస్తున్నాను. "

" నాన్నా, మేం చదువుకొనే పాఠాలలో ఏదైనా డౌట్స్ ఉంటే సెల్ ద్వారా చూసుకోవచ్చు." అన్నాడు

"లితీష్, డౌట్స్ ఉంటే మీ మాస్టారును అడగాలి. మధ్యలో సెల్ ఫోన్ ఎందుకు ,మీమాస్టారు సెల్ ఫోన్ కొనుక్కోమని చెప్పారా " అన్నాడు .

" ఔను నాన్నా." అంటూ అబద్దం చెప్పాడు .

కొంత సమయం తరువాత తండ్రీకొడుకులు స్మార్ట్ ఫోన్ కొనడానికి బజారు వీధివైపు బయలు దేరుతున్న సమయాన రోడ్డుమీద ఒక ఒక అబ్బాయి " అయ్యా, కళ్ళు సరిగ్గా కనబడటం లేదు . దర్మం చెయ్యండి."దీనంగా చేతులెత్తి అడుగుతున్నాడు.

"అయ్యో పాపం చిన్న వయసులోనే కళ్ళు కనిపించడం లేదా "అంటూ జాలిపడి జేబులో వున్న ఐదు రూపాయల బిళ్ళ చేతికి ఇచ్చాడు.

ఇంచుమించు తన వయసున్న అబ్బాయితో "నీ కళ్ళకు ఏమైంది ఎప్పటినుండి కళ్ళు కనపడలేదు " అడిగాడు లితీష్

"ఆరునెలలుగా కనబడటం లేదు. అంతకు మునుపు నేను జమీందారు ఇంటిలో పని చేసేవాడిని. నేను అమ్మా - నాన్న లేని అనాథను "అన్నాడు

"కంటి చూపు ఎలా పోయింది "అడిగాడు లితీష్

"ఒకసారి జమీందారు గారు మూడు నెలల యాత్రలకి బయలు దేరుతూ భవఆ రెండు అప"జయాలు"-భావితరాలకు స్ఫూర్తి శిఖరాలు..! నము ముందు కాపలాగా వరండాలోనే ఉంటూ అక్కడే పడుకోమని చెప్పారు. భోజనానికి పక్కనే వున్న హొటలునందు తినడానికి ఏర్పాటు చేశారు. ఆ మూడు నెలలు నేను చేసిన పొరపాటువలన నా చూపును కోల్పోయాను ." "ఎలాగ" అడిగాడు లితీష్

"జమీందారు గారు భవనం గది తలుపుకు తాళం పెడుతున్న సమయాన చార్జర్ తో పాటు సెల్ఫోన్ వున్న హ్యాండ్ బాగ్ అక్కడే వదిలి వెళ్లిపోయారు"

"ఆయన ఫోను కోసం వెతకలేదా"

"ఆయనకు చాలా ఫోనులుండటం వలన గమనించలేదు అనుకొంటాను "

"ఆ మూడునెలలు ఇరవై నాలుగు గంటలూ వీడియో గేమ్స్ ఆడటంతో మునిగిపోయాను,దాని ఫలితమే ఈ కళ్ళు సరిగ్గా గమనించడం లేదు "

ఆమాటలు వినగానే లితీష్ నందు మార్పు కలిగింది "నా చదువుకు సెల్ ఫోన్ అవసరమని మీతో అబద్ధం చెప్పాను.స్మార్ట్ ఫోన్‌లో వీడియో గేమ్స్ ఆడాలనుకొన్నాను వీడియో డియో గేమ్స్ పిల్లలను ఎంతటి ఆపదలోనికి తీసుకెళు _ందో ఇప్పుడు తెలుసుకున్నాను . నాకు సెల్ ఫోన్ వద్దునాన్నా " అన్నాడు

కొడుకులో మార్పుకు తండ్రి సంతోషించాడు

"నాన్నా మరొక్క విషయం ,మా తరగతిలో అందరూ అబద్దం చెప్పి స్మార్ట్ ఫోన్ కొనాలన్నా ఆలోచనలో వున్నారు . ఆ అబ్బాయిని మా బడికి తీసుకొని వచ్చి కంటి చూపు పోవడానికి కారణం చెబితే సెల్ ఫోన్ కోసం చెప్పిన అబద్దం వెనుక ఎంతటి ప్రమాదం ఉందో గుర్తిస్తారు " అన్నాడు లితీష్.

- ఓట్ర ప్రకాష్ రావు

తిరుత్తణి, 09787446026

## ముసుగు పాత్రలు..!

పైకి అమృతపు
బండాగారాలు
లోపల నింపుకున్న
హాలహలం

పైకి అద్దకపు నవ్వుల
మోములు
తెరచాటున దహించే
అగ్ని గుండాలు

పైకి బూటకపు స్నేహ
హస్తాలు
లోపల దూరం కొట్టె
కుటిల ఆలోచనలు

బయటకు
తేనెలోలికించే
తీపి మాటలు
లోపల చాచుకున్న
విషపు కోరలు

మనసుకి
మూసేగుకున్న
మనుషులు
యదార్థత లేని
జీవితాలు

నమ్మావో...
కుళ్ళు,కుతంత్రాలతో
నిలువెల్లా
ముంచేస్తారు..!!



రచనజి
శ్రీలత కొట్టె
హృదయస్పందన
జనగామ జిల్లా

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# ఆ రెండు అప"జయాలు"- భావితరాలకు స్ఫూర్తి శిఖరాలు..!

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నా పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత,రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలతో సతమవుతున్న మన దేశంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి అంతరిక్ష రాకెట్ ప్రయోగాలు అవసరమా?అని కొంత మేధావి వర్గం విమర్శలకు దీటుగా.."మన దేశంలోని అంతర్గత సమస్యలపై మనందరం ఐకమత్యంగా బాధ్యతతో యుద్ధం చేద్దాం.కానీ విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం వంటి మహానుభావుల చెప్పినట్లు అభివృద్ధి చెందిన దేశంగా మనం ఎదగాలంటే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం ప్రపంచానికి దిక్సూచి కావాలి.కేవలం దీపావళి పండుగ టపాసులకు దేశవ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాం మనమంతా..!

"అంటూ స్పందించింది యావత్ భారతం.చంద్రయాన్-1మిషన్ సక్సెస్ తో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన మన ఇస్రో బృందం చంద్రుని ఉపరితలంపైకి విక్రమ్ ల్యాండర్ ను చేర్చడమే లక్ష్యంగా చేసిన అసాధారణ ప్రయోగం చంద్రయాన్-2. 2019జూలై22న లాంచ్ చేసిన ఈప్రయోగం ఎన్నో దశలను దాటుకుంటూ 95%సఫలం అయిన తర్వాత ఆ మిషన్ సెప్టెంబర్ 7,2019 నాడు కేవలం చంద్రుడి ఉపరితలం నుంచి 2.1కిమీ ఎత్తున ల్యాండర్ భూమి తో సాఫ్ట్ వేర్ సమస్య తలెత్తి సంధానం తెగిపోయింది. సాధారణంగా క్రికెట్, సినిమా,రాజకీయాలపై మాత్రమే ఆసక్తి చూపే ఈ దేశ యువత ఆ రోజు అర్ధరాత్రి మన జాతీయ జెండాలతో టివిలలో కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించింది.కొన్ని లక్షల కిమీ సుదూర ప్రయాణం లో లక్ష్యానికి చేరువలో కొన్ని సెకన్ల వ్యవధిలో అవకాశం చేజారడం యావత్ మన దేశాన్ని తీవ్ర భావోద్వేగపు కన్నీళ్లతో ముంచేసింది.ఆగని కన్నీళ్లతో వున్న అప్పటి ఇస్రో చైర్మన్ కె.శివన్ ను మన ప్రధాని ఓదార్చిన దృశ్యం ఇప్పటికీ మన మనస్సులోనే వుంది.అయినా మన శాస్త్రవేత్తల, ఇంజనీర్ల కృషిని యావత్ భారతం కీర్తించింది.

వేల సంవత్సరాలుగా విభిన్న మతాల వైవిధ్యంలోని ఏకత్వంతో మానవత్వాన్ని చాటిచెప్పే మన భారత భూమిపై అందరికీ నచ్చిన మతం క్రికెట్.మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో 2011 ఐసిసి వన్డే ప్రపంచకప్ గెలిచి మన క్రికెట్ దేవుడు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ని తోటి ఆటగాళ్ళు హర్భజన్, కోహ్లి, యువరాజ్ సింగ్ తదితరులు తమ భుజాలపై మోసిన దృశ్యం సచిన్ రెండు రెండు దశాబ్దాల కలకు,శ్రమకు,పట్టుదలకు, అంకితభావానికి నిదర్శనం.

ఈ జ్ఞాపకాలతో స్వదేశంలో జరిగిన 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్ లోని అన్ని మ్యాచ్ లు గెలిచిన భారత జట్టు ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడింది.ఆ రోజు దాదాపు 518మిలియన్ల వీక్షణలు జరిగాయి.టాస్ ఓడి బ్యాటింగ్ కు వచ్చిన మన ఆటగాళ్ల ఆటకు ప్రతి భారతీయుడి గుండెవేగం పెరుగుతూనే వచ్చింది.కేవలం 240 పరుగుల వద్ద మన ఇన్నింగ్స్ ముగిసింది.తర్వాత వచ్చిన ఆసీస్ బ్యాట్స్ మన్ టావిస్ హెడ్(137) బ్యాటింగ్ విధ్వంసానికి 140 కోట్ల ప్రజల కలలు కన్నీళ్లయ్యాయి.పాట్ కమిన్స్ నాయకత్వం లో 2023 వరల్డ్ కప్ విజేతగా ఆస్ట్రేలియా (6వసారి)గెలిచింది.రోహిత్,కోహ్లి తదితర ఆటగాళ్ళ భావోద్వేగాలను కళ్ళారా చూశాం మనం. ఆ సమయంలో.అయినా ఓటమి బాధతో మళ్ళీ ఓ స్వప్నం కోసం మన రోజుకోసం వేచివున్నాం.

2024 ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ సమరం ఆరంభమయ్యింది.మన రోజు రానే వచ్చింది జూన్ 29,2024.ఆ అర్థరాత్రిలో కూడా 140 కోట్లమంది భారతీయుల కళ్ళల్లో విజయ కాంక్షపు వెలుగులు ప్రసరిస్తున్నాయి.ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ 2024 ఫైనల్ లో భారత్ దక్షిణాఫ్రికా తో తలపడింది.మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20ఓవర్లలో 176/7 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా ఆటగాళ్ళ ఆట చివరి ఐదు ఓవర్లు మన దేశాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.ఓటమిని ఒప్పుకోని రోహిత్ సేన చేసిన పోరాటం యావత్ ప్రపంచపు క్రికెట్ అభిమానుల మనస్సు గెలిచింది.సూర్యకుమార్ పట్టిన క్యాచ్,చివరి బాల్ అయిపోగానే మళ్ళీ ఒకప్పటి కన్నీళ్లతో ఆ గ్రౌండ్ లోని మట్టిని ముద్దాడిన రోహిత్ తో కూడిన కోహ్లి విజయ గర్జన మళ్ళీ ఓసారి మనదేశపు త్రివర్ణ పతాకాన్ని ఎవ్వరికీ అందనంత స్థాయిలో నిలబెట్టింది. దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో గెలిచి 2024 ట్వంటీ ట్వంటీ విశ్వ విజేత గా భారత్ (2వసారి) ఆవిర్భవించింది.అంతే ఆ అర్ధరాత్రిలోనే మన దేశపు నడిరోడ్లపై మన యువత మన జాతీయ జెండాల ప్రదర్శనతో మన విజయ గీతాన్ని ప్రపంచానికి ప్రకటించింది.కలాం గారు అన్నట్లు "మన కలలన్నీ నిజమవుతాయి.కానీ దానికి ముందు నువ్వు ఎన్నో సవాళ్ళను స్వీకరించాలి."

చంద్రయాన్ -2 లోని చిన్న చిన్న పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకొని ఇస్రో ఈ సారి చంద్రయాన్ -3 మిషన్ సాయంతో చంద్రుని ఉపరితలంపై ఖచ్చితంగా భారత జెండా నిలపాలనే లక్ష్యంతో మన అందరి హీరో విక్రమ్ సారాభాయ్ స్ఫూర్తితో విక్రమ్ ల్యాండర్ జూలై 14,2023 ప్రయాణం మొదలెట్టింది. ఎన్నోరోజులు,ఎన్నో దశలు దాటుకుంటూ ఆగష్టు 23 వరకు వెళ్లింది.సాయంత్రం 6 గంటలకు మనమంతా నూతన చరిత్ర రాసే సమయం ఆసన్నమైంది.ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గారి కళ్ళల్లో ఆత్మవిశ్వాసం బలంగా వికసిస్తూనే వుంది.అయినా మనందరి గుండెల్లో తృటిలో చేజారిన ఆనాటి చంద్రయాన్ -2 విజయపు జ్ఞాపకం ఆందోళనను రెట్టింపు చేసింది.అందరూ టివిలముందు ప్రత్యక్ష ప్రసారంలో లీనమయ్యారు.ఈ సారి మన గురి తప్పలేదు.విక్రమ్ ల్యాండర్ ఇస్రోకి సందేశం పంపింది.'

ఇక్కడ విశేషం ఏమిటంటే చంద్రయాన్ -2, చంద్రయాన్ -3 సందర్భాల్లో ఇస్రో కు, 2023,2024 వరల్డ్ కప్ లో మన క్రికెటర్లకు మన దేశం నుంచి సంపూర్ణ మద్దతునిస్తూ, ప్రోత్సాహం అందిస్తూ,ఓటమిని గెలుపు గా మార్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి..నేడు వరుసగా మూడవ సారి మనదేశానికి ప్రధాన మంత్రిగా పనిచేస్తున్న నరేంద్రమోడీ గారు.ఈ ప్రయాణంలో ఆయన పాత్రకు ప్రతి భారతీయుడు గర్వ పడాలి.నిత్యం కుటుంబ, వ్యాపార,చదువు,ఉద్యోగ, ఆర్థిక వంటి ఎన్నో సమస్యలతో సతమవుతు డిప్రెషన్ లో ఆత్మహత్యలు చేసుకోవాలనుకుంటున్న ప్రపంచ యువతరానికి చంద్రయాన్ -2 నుంచి చంద్రయాన్ -3 మరియు 2023 వన్డే క్రికెట్ వరల్డ్ కప్ నుంచి 2024 ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ సాగిన మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, క్రికెటర్లు తదితరులు సాగించిన ప్రయాణం అనితరసాధ్యం.స్ఫూర్తిదాయకం.విశ్వవిఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నట్లు..."ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావచ్చు.కానీ నీ ప్రయత్నం ముందు చాలా చిన్నదే..!".

**ఫిజిక్స్ అరుణ్ కుమార్,**
**నాగర్ కర్నూల్, 9394749536**

# జగిత్యాల నియోజకవర్గ ఆలయాలకు టీటీడీ అభివృద్ధి నిధులు మంజూరు

## ఒక్కో ఆలయానికి 10 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల జులై 17( ప్రజామంటలు): అన్నదాతకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చరిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....తొలి ఏకాదశి సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ హిందూ బంధువులకు మంచి శుభవార్త అన్నారు. జగిత్యాల ప్రాంతములోని 9 ఆలయాలకు ఒక్కో ఆలయానికి 10 లక్షల చొప్పున 90 లక్షలు నిదులు మంజూరు చేసిన టిటీడీ. టిటిడి ఛైర్మెన్, ధర్మకర్తల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగిత్యాల పట్టణంలో శ్రీరామ మందిరం, బ్రాహ్మణ వాడ, శ్రీ గుట్ట రాజేశ్వర దేవస్థానం జగిత్యాల, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం అంబారిపేట్, శ్రీ కోదండ రామాలయం ధరూర్ క్యాంప్, బీరప్ప దేవాలయం జగిత్యాల, శ్రీ హనుమాన్ దేవాలయం తిప్పన్న పెట్, శ్రీ హనుమాన్ దేవాలయం, సింగరావు పెట్, శ్రీ హనుమాన్ దేవాలయం రాయికల్, శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం కొత్త పెట్ లకు ధ్యాన మందిరం, ప్రహారి గోడ, ప్రధాన ద్వారం గేట్ నిమిత్తం నిదులు మంజూరు అయ్యాయని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం లో ఇది వరకే ఆలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయటం జరిగింది అని, పనులు కూడా పూర్తి అయ్యాయని గుర్తు చేశారు. బీర్ పూర్ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి గతంలో 30 లక్షల నిధులు మంజూరు చేయగా పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామీ ఆలయం అభివృద్ధి కి సైతం 80 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అంతర్గాం గ్రామంలో హనుమాన్ ఆలయ అభివృద్ధికి,నియోజకవర్గం లో ఇతర ఆలయాల అభివృద్ధికి నిధులు కోసం దేవాదాయ శాఖ మంత్రి ని కలిసి విన్నవించడం జరిగింది అని అన్నారు.

**మన దేశానికి రైతే వెన్నెముక:**

రైతు పక్షపాతి, రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న అప్పుల పాలు కాకూడదు అని రుణమాఫీ అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణ మాఫీ అనేది హర్షణీయం. ఏకకాలంలో అమలు చేయటం అనేది చరిత్రాత్మకం అన్నారు. రైతుల పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోరే గంగ మల్లు, కుసరి అనిల్, కూతురు రాజేష్, వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు, నాయకులు తక్కురి మల్లేశం, రఘు పతి, రాజన్న, సురేష్ రెడ్డి, రాజు,తదితరులు పాల్గొన్నారు.



## జులై 19 న జరిగే జాబ్ మేళా

**ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు**

జగిత్యాల జులై 17 (ప్రజామంటలు): జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు తేదీ 19 .07.2024 నాడు ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం జగిత్యాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఫ్లిప్ కార్ట్ లో డెలివరీ ఎగ్జిక్యూటివ్ ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ఉద్యోగాలకు ఎస్. ఎస్.సి కలిగి ఉన్నవారు అర్హులు. ఎంపిక కాబడిన అభ్యర్థులు హైద్రబాద్ లో పనిచేయవలసి ఉంటుంది, వేతనము నెలకు 15000 రూ.లు ం ఇన్సెంటివ్స్, ఉచిత వసతి మరియు బోజనం ఇవ్వబడును. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువకులు జులై 19 న జరిగే జాబ్ మేళాకు హాజరయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని బి. సత్యమ్మ జిల్లా ఉపాధికల్పన అధికారి, జగిత్యాల తెలియజేసారు.

**ఇంటర్వ్యూ జరుగు ప్రదేశం:**

జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం జగిత్యాల, జిల్లా కలెక్టర్ భవన సముదాయం రూమ్ నెంబర్ 218 రెండవ అంతస్తు, జగిత్యాల..



## డిప్యూటీ తాసిల్దార్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

### - రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి, ఉపాధ్యక్షులు భూక్య నరసింహ నాయక్ డిమాండ్..

తాడ్వాయి / కామారెడ్డి జూలై 17 (ప్రజామంటలు) : కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తెడ్డు ప్రశాంత్, నాయబ్ తహసిల్దార్ వెంకటేష్ వేధింపులు భరించలేక ఉరి వేసుకుని మరణించాడు. బుధవారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో ప్రశాంత్ స్వగ్రామము గూడెం వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, కేసు నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి డివిజన్ ఏసిపి కలిసి నేటికీ 6 రోజులు గడిచినా సంబంధిత బాద్యున్ని ఎందుకు అరెస్టు చేయలేదని, తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య నరసింహ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెండ్లి రంజిత్ రెడ్డి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, కామారెడ్డి జిల్లా చిరంజీవి, భాస్కర్, గూడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

## పదవి విరమణ చేసిన జెడ్పి చైర్పర్సన్ కు సత్కారం





జగిత్యాల జులై 17 (ప్రజామంటలు): పట్టణములోని శీలంవాడ హనుమాన్ మున్నూరుకాపు సంఘం వారి ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని దిగ్విజయంగా ముగించుకొని పదవి విరమణ చేసిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మున్నూరుకాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వొద్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ ఎన్నికైన సందర్భంగా శీలంవాడ - హనుమాన్ మున్నూరుకాపు సంఘం వారి ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీలంవాడ - హనుమాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు శీలం ప్రవీణ్, జగిత్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శీలం ప్రియాంక ప్రవీణ్, హనుమాన్ మున్నూరుకాపు సంఘం నాయకులు జంగిలి ఓంకార్, శీలం శంకర్, రౌతు రవి, నత్తి గంగాధర్, శీలం వేణు,శీలం గంగాధర్, శీలం రాజు, నాలం గంగాధర్, శీలం సుధీర్, శీలం నారాయణ, జున్ను రమేష్, శీలం సంతోష్, శీలం నర్సయ్య, శీలం రాయమల్లు శీలం కిషణ్ తదితరులు పాల్గొన్నారు.



### బిబికే ఆధ్వర్యంలో

## పెద్దపులి పుర్రెలు ఉచిత పంపిణి

గొల్లపల్లి జులై 17 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో మొహర్రం సందర్భంగా భీంరాజ్ పల్లి బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో కీ :శే:ఎరుసాని రాజయ్య జ్ఞాపకార్ధంగా యూత్ సభ్యులకు పెద్దపులి పుర్రెలు, రంగులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ముందుగా మసీదులో మొహమ్మద్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రెవెళ్ల సత్తన్న, కంది స్వామి, సింగారపు లచ్చయ్య, బొమ్మన వెంకటేశం, నరేందర్,కంది సత్తయ్య,పొట్ట తిరుపతి,కంది మహేష్, కళ్లెం సందీప్, తొగిటి శ్రావణ్, ఆకాష్, శివ కృష్ణ, కొల గాని తిరుపతి, పెద్దయ్య, బొమ్మన మహేష్, గుర్రం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తీర్ణులైన గౌడ మెరిట్ విద్యార్థులకు

### నగదు పురస్కారాలకు ఆహ్వానం

జనగామ జూలై 17 (ప్రజామంటలు): పదో తరగతిలో ఉత్తీర్ణులైన గౌడ మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలకు జనగామ కౌండిన్య సహకార పరపతి సంఘం అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన కౌండిన్య సహకార పరపతి సంఘం సమావేశం కుర్రెముల యాదగిరి గౌడ్ అధ్యక్షతన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జనగామ జిల్లాలోని గౌడ బంధువుల పిల్లలను ఉన్నత చదువులు చదవటానికి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవ తరగతి 2023 -2024లో ఉత్తీర్ణులైన వారికి నగదు పురస్కారం ప్రశాంస పత్రం లతో సన్మానం చేయాలని జనగామ పట్టణ కౌండిన్య సహకార పరపతి సంఘం నిర్ణయం తీసుకుంది. గౌడ కుల బంధువుల పిల్లల పేర్లు జూలై 20 వ తేది లోగా నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకునే వారు 10 వ తరగతి మెమో జిరాక్స్, బాధ్యులు కుర్రెముల యాదగిరి గౌడ్ 9848262702, అంబటి రాజయ్య గౌడ్ 9346381297, దూడల రమేష్ గౌడ్ 9848228317, వగలబోయిన విజయ్ కుమార్ గౌడ్ 9490855898 నెంబర్ల లో ఎవరికైనా తమ దరఖాస్తులు సమర్పించాలని కోరింది. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు కన్నా పరశు రాములు, మేకపోతుల ఆంజనేయులు, గూడు రాజబోస్, మాచర్ల ప్రభాకర్, బైరగోని శ్రీనివాస్, బత్తిని చొక్కయ్య, మాచర్ల బాలరాజ్, మడిపల్లి ఐలయ్య, బూడిద సుధాకర్, కన్నా శ్రీనివాస్, అంబటి అంజయ్య పాల్గొన్నారు.

## గాంధీలో గుర్తు తెలియని పేషెంట్ మృతి



సికింద్రాబాద్ జూలై 17 (ప్రజామంటలు): గాంధీ ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియని పేషెంట్ మృతి చెందాడు. చిలకలగూడ ఎస్.ఐ. పి.కిషోర్ కథనం ప్రకారం...ఈనెల 15న గాంధీ ఆసుపత్రి ఓపీ బిల్డింగ్ వద్ద ముక్కు నుంచి రక్తం కారుతున్న 25%-%30 ఏండ్ల మద్య వయస్సు కలిగిన వ్యక్తిని చూసిన సెక్యూరిటీ సిబ్బంది, సందర్శకుల సాయంతో ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేయించారు. అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్ళిన సదరు వ్యక్తికి డాక్టర్లు ట్రీట్మెంట్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ట్రీట్మెంట్ పొందుతూ సదరు గుర్తు తెలియని వ్యక్తి చనిపోయాడు. జేబులో అస్తమా ఇన్ హేలర్ తప్ప ఎలాంటి వివరాలు లభించకపోవడంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఫొటోలోని వ్యక్తిని గుర్తు పట్టిన వారు తమను సంప్రదించాలని ఎస్.ఐ కోరారు.

## దేవన్నపేట లో వైభవంగా బోనాలు



హాసన్పార్టీ జులై 17 (ప్రజా మంటలు) : హనంకొండ జిల్లా :హాసంపర్తి మండలం 65డివిజన్ దేవన్నపేట గ్రామంలో అంగరంగ వైభవంగా బీరన్న బోనాల పండుగ జరిగింది. గ్రామంలో ఉన్న 250గడప పై చిలుకు ఉన్న యాదవ సోదరసోదరీమణులు ప్రతి ఇంటి నుండి తమ తమ బోనాలను వేకువజమున లేచి వాకిల్లను శుభ్రం చేసుకొని కల్లాపి చల్లుకొని ఇంటిని శుభ్రం చేసుకొని తలంటు పోసుకొని, బోనం ఎత్తుకొని వేపకొమ్మలు పట్టుకొని ఊరేగింపుగా బయలు దేరారు. డప్పు వాయిద్యాల మధ్య దేవుని పునుకొంటూ ఎగురుకుంటూ బీరన్నదేవునికి బోనాలను మరియు యాటలను సమర్పించుకోవడం జరిగింది ఇందులో అనేక మంది మహిళలు గ్రామ యాదవ సంఘము పెద్దలు బీరన్న గుడి కమిటి సభ్యులు పాల్గొనడం జరిగింది.


## బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద

హైదరాబాద్,జూలై17 (ప్రజామంటలు): తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద బాధ్యతలు స్వీకరించారు. బుధవారం బుద్ధభవన్లోఓ ఆమె బాధ్యతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క తదితరులు హాజరయ్యారు. శారదకు అభినందనలు తెలిపారు.

## మాజీమంత్రిపెద్దిరెడ్డికి షాక్

### అక్రమిత భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత

చిత్తూరు,జూలై17 (ప్రజామంటలు): వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బిగ్ షాక్ తగిలింది. పెద్దిరెడ్డి భూముల దందాలకు చిత్తూరు జిల్లా కలెక్టర్ బ్రేక్ వేశారు. పుంగనూరు నియోజకవర్గం రాగాని పల్లిలో రూ. 100 కోట్లు విలువ చేసే 982 ఎకరాల ప్రభుత్వ అనాదీన భూములను పెద్దిరెడ్డి, ఆయన అనుచరులు కాజేశారు. పెద్దిరెడ్డి మంత్రిగా ఉన్న సమయం లో ఆయన అనుచరులకు నాటి అధికారులు ఈ భూములను కట్టబెట్టారు. అయితే, కొత్త ప్రభుత్వంలో వీరి అరాచకాలు, అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. తాజాగా స్థానిక రైతులు కొందరు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారని.. పెద్ది రెడ్డి అనుచరుల పేరిట ఆ భూములను రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్.. వెంటనే అన్యాక్రాంతమైన భూములపై ఫోకస్ పెట్టారు. ఈ భూములపై రివిజన్ పిటిషన్ వేయాలని ల్యాండ్ సెటిల్‌మెంట్ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.పుంగనూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలు అన్నీఇన్నీ కావని స్థానికులు చెబుతున్నారు. అధికారం దర్పంతో తాను ఏం చేసినా చెల్లుద్దని.. ఇష్టారీతిన వ్యవహరించేవారని ఆరోపిస్తున్నారు. వందలాది ఎకరాల భూములను కబ్జా చేశారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి దోపిడీపై, కబ్జాలపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మల్యాల మండలం, కొండగట్టు మారుతి టౌన్షిప్ ప్రాంతంలో ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల గంగాధర్ (40) కాలకృత్యాలు తీసుకోవడానికి వెళ్లి అనుమానాస్పద మృతి. మల్యాల ఎస్సై నరేష్ విచారణ చేపడుతున్నారు.

# భూహక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నాం

### ప్రత్యేక హోదా కోసం పోరాడాల్సిందే: రామకృష్ణ

గుంటూరు,జూలై17(ప్రజామంటలు): భూ హక్కు చట్టం రద్దును స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వం మొండి వైఖరితో భూ హక్కు చట్టాన్ని తెచ్చిందన్నారు. ఉచిత ఇసుక వల్ల స్థానిక నాయకులు, మంత్రులు జోక్యం చేసుకుని చెడ్డ పేరు తెచుకోవద్దని సూచించారు. వైజాగ్ భీమిలిలో ఎర్రమట్టి దిబ్బలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఢిల్లీ ప్రయాణం మంచిదేనని సీపీఐ రామకృష్ణ వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రాన్ని ఆర్థిక అధోగతిని నుంచి బయట పడేయాలన్నారు. ప్రత్యేక హోదా కోసం సీఎం కేంద్రంపై ఒత్తిడి చెయ్యాలన్నారు. బీహార్ సీఎం ప్రత్యేక హోదా కోరుతున్నా రన్నారు. విభజన హామీ అమలు, ప్రత్యేక హోదా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు లేకుంటే రాష్ట్రంలో ప్రాజెక్టులు, రోడ్లు ఎలా కడతారని ప్రశ్నించారు. పోలవరంలో అవకతవకలు జరిగితే సరిదిద్ది ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. అమరావతితో పాటు పోలవరం కూడా పూర్తి చెయ్యాలని రామకృష్ణ పేర్కొన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులు

జగిత్యాల జులై 17 ( ప్రజామంటలు):
జిల్లా మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలువగా నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి మల్లారెడ్డి, కోశాధికారి కుంట సుధాకర్, ఉపాధ్యక్షులు బండారి శంకరయ్య, పుప్పాల రాజేష్ , చిన్నం తిరుపతి, వంగల రమేష్, సహాయ కార్యదర్శి రాజిరెడ్డి, లింగారెడ్డి, గంగాధర్, మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి బండారి రాజ్ కుమార్, నాయకులు జాజాల రమేష్, అల్లె రమేష్, జంగిలి శశి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం



జనగామ జులై 17 (ప్రజామంటలు):
జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం 2008-2009 విద్యాసంవత్సరంలో ఎస్ ఎస్ సి విద్యను అభ్యసించిన విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. నాటి 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఒకచోట చేరి, అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించి,సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ%౯%. జీవితంలో బాల్యం మరుపురాని అనిర్వచనీయ అమూల్య ఘట్టమన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు, అనుభూతి జీవితకాలం గుర్తుండిపోతుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం వల్ల ఒకరి పట్ల ఒకరికి గౌరవం, స్నేహభావం,ప్రేమాప్యాయత,బంధుత్వం పరిఢవిల్లి, సమైక్యత పెంపొందుతుందని సోషల్ టీచర్ అలెగ్జాండర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సి.హెచ్. అంబేద్కర్, బి.శ్యాం సుందర్, ఉమామహేశ్వర్ రెడ్డి, రాజయ్య, సుద్దాల యాదగిరి హాజరు కాగా, విద్యార్థులు ప్యారాల అనీల్, పరశురాములు, రంజిత్ కుమార్ గౌడ్, హరి, బీమగోని శివగౌడ్, ప్రశాంత్, తిరుపతి, రాజు, రాజశేఖర్ గౌడ్, సంపత్, కమలాకర్, కిషన్, రోహిత్, ప్రసాద్, దీపిక, సునిత, అనూష, మౌనికారెడ్డి, శిరీష, సంధ్య, పల్లవి, అనిత పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగెళ లో ఏడు సంవత్సరాల బాలుని పై పిచ్చి కుక్క దాడి ఇంటి బయట ఆడుకుంటుండగా దాడి చేసిన పిచ్చికుక్క. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన తల్లిదండ్రులు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



రాయికల్ జూలై 17 (ప్రజామంటలు):
రాయికల్ పట్టణానికి చెందిన ఇమ్మడి విజయ్ కుమార్- హరిణి ల కుమారుడు హశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాయికల్ మండలం వడ్డలింగాపూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నూనె, పప్పులు, సబ్బులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పుట్టినరోజు వేడుకలకు అయ్యే ఖర్చుతో ఒక నిరుపేద కుటుంబానికి సహాయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కడకుంట్ల జగదీశ్వర్, చింతకుంట సాయికుమార్, యాచమనేని కిరణ్, భూక్య గంగాధర్ నాయక్, భూక్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పండుగ సాయన్న విగ్రహం పెట్టాలె



సికింద్రాబాద్ జూలై 17 (ప్రజామంటలు): ముదిరాజ్ లతోపాటు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రభుత్వం నెలకొల్పాలని ఆల్ ఇండియా ముదిరాజ్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ కోరారు. ముదిరాజ్ ల నాయకులు దివంగత పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పొట్లకాయల మీడియాతో మాట్లాడుతూ.... గతంలో పటేల్ పట్వారీల వ్యవస్థలో వారి ఆగడాలను అడ్డుకొని, దోపిడి దొరల గోదాములు బద్దలు కొట్టి పేదలకు పంచిపెట్టిన మహానీయులు పండుగ సాయన్న అని అన్నారు. పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జనగామ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులుగా గుగిల్ల నర్సయ్య

జనగామ జూలై 17 (ప్రజామంటలు):



జనగామ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులుగా ప్రముఖ కళాకారులు, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగిల్ల నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనగామ జిల్లా బతుకమ్మ కుంటలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్వేల్ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన జరిగిన ఉద్యమ నిరుద్యోగ ఆత్మీయ సమ్మేళనంలో ఎన్నుకున్నారు.ముఖ్యఅతిథిగా జవ్వాజి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు అందే సోమయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా గుగిల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా షాపెల్లి రమేష్, కోశాధికారిగా గజ్వేల్లి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జనగామ జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ నర్సయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంతో కళాకారుల బ్రతుకులు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కళాకారుల సాధక బాధకాలు విన్నవించి వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు న్యాయం చేస్తుందని నర్సయ్య ప్రగాఢ విశ్వాసం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు కుమారస్వామి, శ్రీనివాస్, అంజన్న, మల్లయ్య, వెంకటేష్, గ్యార సోమయ్య, గుగ్గిళ్ళ ఎల్లయ్య, గజ్వేల్లి శివాజీ, నక్క లింగయ్య యాదవ్, గానుగంటి కవిత, పిల్లుట్ల ఉమాపతి, మునిగాల రజిత, దామెర లావణ్య, రమ్య, సంధ్య పాల్గొన్నారు.


## మరిగడిలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట ర్యాలీ



జనగామ జూలై 17 (ప్రజామంటలు):
జనగామ మండలం మరిగడి గ్రామములో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆదేశానుసారం అమ్మమాట అంగన్‌వాడీ బాట' ర్యాలీ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చేర్‌పర్సన్ మచ్చ రజిత, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ రెడ్డి, రేణుకుంట్ల మురళి పాల్గొని మాట్లాడుతూ గ్రామము లో ఉన్న మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీ సెంటర్ లలో చేర్పించి చదివించి నట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. చేర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ.... అంగన్‌వాడీ సెంటర్ లకు సర్కారు ఉచితంగా సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు యాక లక్ష్మి, సుజాత ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుస్టీఫెన్, సాంబరాజు, శివరంజని రెడ్డి,రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, జలీల్, భవాని, వాణిశ్రీ, ప్రభాకర్, ఆశ వర్కర్స్ లత, మంగ పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి ప్రత్యేక మహోత్సవం

ఎల్కతుర్తి జులై 17 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం మల్బాపూర్ లో ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకాలు అర్చన కార్యక్రమాలు అష్టోత్తర బిల్వార్చన సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజిభావన ఋషి, అనంతరాములు, కపివర్ధన్,మహేందర్, కిషోర్, విష్ణుమూర్తి, రాజేష్, స్వామి భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.





## న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెంచాలి మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

రాయికల్ జులై (ప్రజామంటలు):
న్యాయ వ్యవస్థ పై న్యాయవాదులు ప్రజల్లో నమ్మకం పెంచాలని మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. బుధవారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కొత్తపెల్లి రంజిత్,బొల్లె రమేష్,అల్లే పురుషోత్తం, అల్లె వనిత, మచ్చ శేఖర్, చిట్యాల నిఖిల్, మాచర్ల స్వప్న, శ్రీలక్ష్మి లను శాలువా, మెమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలోని చట్టాలను ప్రజలకు వివరిస్తూ న్యాయం కోసం పోరాడాలన్నారు. న్యాయం కోసం వచ్చిన ప్రజలకు అండగా ఉండి న్యాయ సలహాలు అందించి న్యాయం జరిగేలా పోరాటం చేయాల్సిన బాధ్యత అడ్వకేట్ లకే ఉందన్నారు. న్యాయవ్యవస్థ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి. మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా గుడిలో శ్రీసాయి సప్తాహము ఘనంగా శ్రీసిద్ధి వినాయక సేవా



సికింద్రాబాద్ జూలై 17 (ప్రజామంటలు):
పద్మారావునగర్ లోని శ్రీసాయి బాబా ఆలయంలో శ్రీసాయి సప్తాహము వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వారం రోజుల పాటు వివిద దేవతలకు ప్రత్యేక సేవలు, అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధవారం ఉదయం భక్తులు శ్రీసిద్ధి వినాయక సేవా కార్యక్రమ పూజలను నిర్వహించారు. విఘ్నేశ్వరుడికి ఎంతో ప్రీతికరమైన దూర్వగడ్డితో భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆశ్రమంలో నెలకొని ఉన్న రావి, వేప వృక్షాలకు ఆశ్రమ ఉత్తరాధికారి కీర్తిమా మండపారధన, నవగ్రహ పూజ నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ కళ్యాణాన్ని పూజ్య సద్గురు శ్రీశ్రీశ్రీ సాయికుమార్ ఘనంగా నిర్వహించారు. దంతూరి పండరీనాథ్ హాజరయ్యారు. సాయంత్రం భక్తులు సామూహిక శ్రీసాయి విష్ణుసహస్రనామ సేవను నిర్వహించారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన పొన్నం యువసేన

ఎల్కతుర్తి జులై 17 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఇటీవల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పొన్నం యువసేన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అలాగే ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతున్న కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి తన వంతు సహాయంగా 2000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, గోడిశాల అర్జున్ గౌడ్, గోడిశాల రాజయ్య,అంబాల స్వామి, జనగాని సురేష్, ప్రదీప్, రజక సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి రాజు, సల్మాన్, తంగళ్ళపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.







## గీత కార్మిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### గండి రంజిత్ కుమార్ గౌడ్

జమ్మికుంట జూలై 17 (ప్రజామంటలు):
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నగేష్ గౌడ్ సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు అదేవిధంగా సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్రంలో తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు ఇప్పటివరకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే నిధులు మంజూరు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది ఈ విషయంలో, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపెట్టి గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులకు తక్షణమే అందించాలని ప్రమాదాల బారిన పడకుండా గీత కార్మికులను కాపాడాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు.

## సంబరాలకు ముస్తాబవుతున్న రైతు వేదికలు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు**

జమ్మికుంట జూలై 17 (ప్రజామంటలు):





హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతు వేదికలు సంబరాలకు ముస్తాబవుతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు, రైతు వేదికలను ముస్తాబు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు రైతుల ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని టీవీ మానిటర్ ద్వారా రైతులు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించేలాగా వ్యవసాయ అధికారులు రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది. ఈ కార్యక్రమము విజయవంత చేయుట కొరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. రైతు ఉత్సవాల సంబరాల భాగంగా రైతులకు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేస్తారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతు వేదికల వచ్చిన రైతులతో రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పాల్గొంటారు.

## వైభవంగా తొలి ఏకాదశి ఉత్సవం

కరీంనగర్ జూలై 17 (ప్రజామంటలు):



స్థానిక తిరుమల్ నగర్ లోని మయూరగిరి పీఠం శ్రీ నిలయంలో తొలి ఏకాదశి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు పీఠాధిపతులు నమిల కొండ రమణాచారి స్వామి వారి ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామికి ఫల పంచామృత అభిషేకాలు అర్చనలు ఆరాధనలు లక్ష్మీనారాయణ హోమం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాలు, భజనలు, హనుమాన్ చాలీసా పారాయణాలు వైభవంగా జరిగాయి. పలు ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు లక్ష్మీనారాయణ స్వామిని అర్చించి ఆరాధించారు. స్వామివారి కృపాకటాక్షాలు అందరి మీద ఉండాలని, అందరూ సుఖసంతోషాలతోని లోకమంతా సుభిక్షంగా ఉండాలని రమణాచార్యులు తెలియపరిచారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు శ్రీరామ సేవా తరంగిణి ట్రస్ట్ సభ్యులు చక్కటి వసతులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# ధర్మపురిలో ఘనంగా మొహర్రం వేడుకలు

( రామ కిష్టయ్య సంగన భట్ల)

## అశూర్ ఖానా వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం



ధర్మపురి జులై 17 (ప్రజా మంటలు) :
సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన భార తీయ సంస్కృతికి, మత సామరస్యానికి ప్రతీకయైన ధర్మపురి పట్టణంలో బుధ వారం మొహర్రం వేడుకలు ఘనంగా, వైభవంగా జరిగాయి. క్షేత్రంలో శతాబ్దాలుగా హిందువులూ, ముస్లిం సోదరులూ సమిష్టిగా జరుపుకోవడం సనాతన వారసత్వ సాంప్రదాయంగా ఆచరణ కాగా, అట్టి రోజును ఇస్లాం మతస్తులు త్యాగదినంగా పరిగణించి మొహర్రం పండగ జరుపు కోవడం ప్రాచీనాచారం. ధర్మసంస్థాపనార్థం హజ్రత్ ఇమాం హుస్సేన్, హసన్లు తమ ప్రాణాలను అర్పించి 1780 సంవత్సరాలు గడిచినా అమరవీరుల త్యాగాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్మరిస్తూ, అమరుల త్యాగ శీలతకు జోహార్లను అర్పించడం, హసన్, హుస్సేన్ త్యాగ శీలతకు ప్రతీకగా పీర్ల దిన్నాన్ని జరుపుకుంటూ అమర వీరులను స్మరించడం పూర్వాచారం. బాణాలతో దారుణంగా అమర వీరులను హతమార్చి, తలను మొండెంనుండి వేరుచేసి, చేతులను ఖండించి బాణాలకు, బరిసెలకు తగిలించుకు నాట్య విన్యాసాలు చేసిన నేపథ్యంలో, అట్టిరోజును ఇస్లాం మతస్తులు త్యాగదినంగా పరిగణించి మొహర్రం పండగ జరుపుకుంటారు. హుస్సేన్ త్యాగ శీలతకు ప్రతీకగా పీర్ల దిన్నాని జరుపుకుంటూ అమర వీరులను స్మరిస్తారు. స్థాక ముస్లిం మత పెద్దలు కథనం ప్రకారం గోల్కండ రాజ్యాన్నేలిన మహమ్మద్ కులీ కుతుబ్షా (1580-1612) పరిపాలనా సమయంలో ధర్మపురి క్షేత్రంలో అశూర్ ఖానా ఏర్పాటు చేసినట్లు చేసి, ఇమాం హుస్సేన్ మరియు ఖాసింల పేర పీర్లను నెలకొల్పడం జరిగింది చెపుతారు. క్షేత్రంలోని రెండు మసీదులకు సంబంధించి వారం రోజులపాటు హిందూ, ముస్లిం సోదరులు కలిసిక ట్టుగా పీర్లను నెలకొల్పి, పదవ రోజు గోదావరి నదికి వేలాదిమంది తోడు రాగా వెళ్ళి పరిసమాప్తి గావించడం పరంపరానుగతంగా వస్తున్న ఆచర ణలో భాగంగా, చివరి రోజైన పీర్ల పండగ సందర్భంగా బుధ వారం సాయంత్రం పెద్ద సంఖ్యలో సంతానహీనులైన హిందూ స్త్రీలు మొక్కులు చెల్లించుకోగా, పిల్లలు, పెద్దలు తేడాలేక పులుల మరియు ఇతర వేషాలతో విన్యాసాలు చేస్తూ, ఆడుతూ డబ్బులు ప్రోగుచేసుకోవడం జరి గింది. ఈసందర్భంగా అశూరనా సమీపాన పెద్ద అగ్నిగుండం ఏర్పా టుచేసి, చుట్టూ ఆనందంతో తిరగడం, పీర్లతోపాటు సవారీలను తీసుకె ళ్ళడం ధర్మపురి క్షేత్రానికే పరిమితమైన సనాతన ఆచారంగా వస్తున్న నేప థ్యంలో ముందుగా, మంగళ, బుధ వారాలలో వరుసగా ఉదయా త్పూర్వం అశూర ఖానా నుండి పీర్లను స్థాక శ్రీరామలింగేశ్వరాయలం వద్దకు తెచ్చి, సరిహత్తులు నిర్వహించి, తిరిగి వెళ్ళి, బుధ వారం సాయంత్రం అశేష హిందూ, ముస్లిం జనవాహిని వెంటరాగా, ప్రధాన రహదారిగుండా గోదావరి వరకు వెళ్ళి, నదినీటిలో నిమజ్జనం గావించి, పరిసమాప్తి చేశారు. రోడుకిరువైపులా నిలిచిన ప్రజలు ఈకార్యక్రమాన్ని సాంతం వీక్షించారు.



## మేడిగడ్డకు భారీగా వరదనీరు

**సరస్వతీ బ్యారేజీలో నిలిచిపోయిన సెస్మిక్ పరీక్షలు**

**ఓపి గనుల్లో నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**

జయశంకర్ భూపాలపల్లి, జూలై 17 (ప్రజా మంటలు) :
కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం సరస్వతీ బ్యారేజీలో సెస్మిక్ పరీక్షలకు వర్షం కారణంగా తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో నిపుణులు బ్యారేజ్ టెస్టులు నిలిపివేశారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కు వరద ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. గత రెండు రోజుల నుండి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులలోకి వరద నీరు చేరి ప్రవహిస్తుంది. దీంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద 49వేల 500 క్యుసెక్కుల వరద వస్తుండగా బ్యారేజ్ లోని 85 గేట్లన్ని పూర్తిగా ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లుగా ఇరిగేషన్ అధికారులు దిగువకు తరలిస్తున్నారు. ఎగువన ఉన్న కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదుల నీటిమట్టం 5.40 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది. మానేరు నుంచి 4 వేల క్యూసెక్కుల వరద రావడంతో పనులకు ఆటంకం కలిగింది. బ్యారేజీకి ఎగువ, దిగువన 44 జియో ఫిజికల్, సెస్మిక్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, మరో 9 పరీక్షలు పెండింగ్లో ఉన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో సింగరేణి ఉపరితల బొగ్గు గనుల్లో భారీగా నీరు, మట్టి చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లు అధికారులు తెలిపారు. భూపాలపల్లి ఓసీ-2, 3 గనుల్లో 6 వేల టన్నులు, తాడిచర్ల ఓసీలో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, దాదాపు సింగరేణికి రూ. కోటి వరకు నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. కాగా, వర్షాలు తగ్గుము ఖం పట్టిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అన్నారం (సరస్వతి) బరాజ్ అప్ స్ట్రీమ్లో చేపట్టిన రెండో దశ జియో ఫిజికల్ పరీక్షలు బుధవారం నిలిచిపోయాయి. 29, 30వ గేట్ వద్ద పుణె నుంచి వచ్చిన సీడబ్ల్యూపీఆర్ఎస్ రెండో బృందం వారం రోజులుగా బోర్ వెల్ వేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాన తగ్గుముఖం పట్టిన తర్వాత మళ్లీ పరీక్షలు చేపడతామని ఇంజినీర్లు తెలిపారు.

# హరిహర సన్నిధిలో తొలి వైభవంగా ఏకాదశి వేడుకలు

రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి జులై 17 (ప్రజా మంటలు) :
ధర్మపురి క్షేత్రస్థ శ్రీ లక్ష్మీ నర సింహస్వామి వారి దేవస్థానంలో దేవాలయాలలో, బుధ వారం ఆషాఢ శుద్ధ ఏకాదశి పర్వదినం యుత అభిషేకం, అవధారయ పూజలు, హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు.
సుదూర ప్రాంతాలనుండి, ఆర్టీసీ బస్సులలో, ప్రైవేటు వాహనాలలో ఉదయాత్పూర్వం నుండి ఏతెంచిన భక్తులు, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం దైవ దర్శనార్థం దేవాలయాల వద్ద వేచి ఉన్నారు. పర్వ దిన సందర్భంగా దేవస్థానం ఏసీ ఈఓ సంకటాల శ్రీవాస్ మార్గదర్శకత్వంలో, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సి. అ. శ్రీవాస్ అలువాల ద్వారా, ఆస్థాన వేద పండితులు బజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఆర్చక పురోహి తులు బజ్జా సంతోష శర్మ, సంపత్ కుమార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, రాజగోపాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీవాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీవా సాచార్య, వివిధ ఆలయాల అర్చకులు విధివిధాన వేదోక్త, పంచోపషత్ యుక్త ప్రత్యేక పర్వ దిన పూజలు, నిత్య కళ్యాణాదులను నిర్వహించారు. ప్రధానంగా ప్రధానాలయాలలో ఏకాదశి పర్వదినాన మహా క్షీరాభిషేకాది కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో కన్నుల పండువగా నిర్వహించారు. పండితులు, అర్చకులు, సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు వలసిన ఏర్పాట్లు గావించారు. భక్తులు ఏకాదశి సందర్భ ప్రత్యేక పూజాదికాలలో పాల్గన్నారు.

**భక్తి శ్రద్ధలతో గోదావరి స్నానాలు**
ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా అశేష భక్తులు తరలి వచ్చారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులలో తొలి పేర్నెకగన్న ఈరోజు పవిత్ర దినమై, పుణ్య కాలము భావించే భక్తులు సూర్యోదయాకి పూర్వమే స్నానాదులు ఆచరించి, దానాదులు చేయాలనే సంకల్పంతో సుదూర ప్రాంతాల నుండి ఉదయాత్పూర్వమే క్షేత్రాకి చేరుకున్నారు. దక్షిణాభిముఖంగా ప్రవ హిస్తూ విశేష మహిమ్వా తయైన గోదావరిలో భక్తులు, యాత్రికులు, స్థాకులు, ఉషకాల సమయంలో పవిత్ర గోదా వరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. భక్తులు దాన ధర్మాలను ఆచరించారు. గోదావరి పురోహితులచే అర్ఘ్య ప్రదాన, సంకల్పాదులను చెప్పించుకు, గోదావరి మాతను అర్చించారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థాక మూల విరాట్టులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణు గోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామ, శ్రీరామలింగేశ్వరాది ఆలయాలలో ప్రత్యేక ప్రాత్ణ కాల అర్చనలు, పూజలు, అభిషేకాలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు దైవ దర్శ నాలు చేసుకున్నారు. దేవస్థానం ఈఓ శ్రీవాస్ ఆధ్వర్యంలో, సూపరింటెండెంట్ కిరణ్, సీయర్ అసిస్టెంట్ శ్రీవాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేద వేదపండితులు రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీవాసాచార్య, నేరెళ్ళ శ్రీవాసాచార్య, రమణాచార్య, నరసింహమూర్తి, వంశీ కఅష్ణ, అరుణ్, వామన్, అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైతుకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోం

## మాజీమంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జూలై17 (ప్రజామంటలు):
కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడు తూ.. తెలంగాణ ఉన్నన్ని రోజులు రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ పేరును ప్రజలు మర్చిపోరన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రైతుల కష్టాలను సీఎం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. పార్టీలో చేరి కలపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే పాలనపై సీఎం రేవంత్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులను తొలగించేందుకు కొర్రీలు పెడుతున్నారన్నారు. ప్రస్తుత నిబంధనలు చూస్తే కనీసం 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. కేసీఆర్‌ను అభాసుపాలు చేయాలనే కుట్ర కోణంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెల్లదీస్తున్నాడని, సుప్రీం కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. అంగన్‌వాడీలకు గుర్తింపు తీసుకువచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమన్న విషయాన్ని ఆ శాఖ మంత్రి సీతక్క మర్చిపోవద్దన్నారు. అంగన్‌వాడీలకు రూ. 13 వేల వేతనం తో పాటు పదవీకాలం ముగిస్తే రూ. 2 లక్షలు ఇవ్వాలనే జీవోను తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వ మన్నా రు. ఎన్నికల కోడ్‌తో ఆ జీవో బయటకు రాలేదని, అది కూడా కాంగ్రెస్ చేసినట్లు చెప్పుకోవడం శోచనీయ మన్నారు. అలాగే కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో నిరంకుశ పాలన కొనసాగుతున్నదన్నారు.

# ముగ్గురిని బలిగొనన ఈత సరదా

## ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం

సూర్యాపేట,జూలై17 (ప్రజా మంటలు):
సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ముగ్గురు ప్రాణాలను బలి తీసుకుంది. క్వారీ గుంతలో ఈతకు వెళ్లిన ముగ్గురు మృతి చెందారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మృతులు శావల్య రాజు (45) అతడి కూతురు శ్రావల్య ఉష (12),శ్రీపాల్ రెడ్డి (40 )గా గుర్తించారు. మృతులు హైదరాబాద్ నుంచి బంధువుల ఇంటికి వచ్చి స్థానిక క్రషర్ గుంతల్లో ఈతకు వెళ్లినట్లు సమాచారం. చుట్టపు చూపుగా వచ్చి ఒకేసారి ముగ్గురు మృత్యువాత పడటంతో బొప్పారంలో విషాదఛాయలు అలుము కున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీగా గంజాయి పట్టివేత

## ముగ్గరు వ్యక్తుల అరెస్ట్

నల్లగొండ,జూలై17 (ప్రజా మంటలు):
అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 73.825 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి గుండా గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొర్లపహాడ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేసినట్లు తెలిపారు. అనుమానస్పదంగా వెళ్తున్న ఓ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 18,45,625 రూపాయలు ఉంటుందని చెప్పారు. నిందితులు అశోక్ కుమార్, దీపు కుమార్, సుష్మా రాయ్‌ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు బారిని పడి యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు.



# రైతుకు అండగా నిలవాలనే రుణమాఫీ

**వ్యవసాయం బలోపేతం చేసేందుకే నిర్ణయం**

**రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, (ప్రజామంటలు):
రైతు దేశానికి వెన్నెముక అని.. ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ధృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందజేస్తున్నామని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలి. అంతిమంగా రైతు సోదరులు ఆర్థికంగా బలపడడానికి రైతాంగానికి ఎల్లవేళలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అందు కే రైతులకు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ రంగం బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్ర బాగుంటుంది, వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుంది. రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఈ లక్ష్యం చేరుకోవడానికి పంట రుణ మాఫీ పథకం ద్వారా రైతన్నలకు మంచి ప్రారంభం లభించిందన్నారు. జూలై 18వ తేదీన లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తున్నామని, ఆ రోజు సాయంత్రం వరకు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

# మూడు రైళ్లకు స్టాపుల ఎత్తివేత

## రైల్వే శాఖ నిర్ణయంపై ఆందోళన

మిర్యాలగూడ,జూలై17 (ప్రజామంటలు):
నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 19 నుంచి మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌లలో స్టాప్ ఎత్తివేస్తూ రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఈ నిర్ణయంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులకు కష్టాలు మొదలు కానున్నాయి. కరోనా సమయంలో రైల్వేబోర్డు అధికారులు నారాయణాద్రి, విశాఖ, చెన్నై రైళ్లకు ఆయా స్టేషన్లలో నిలపకుండా ఆదేశాలు జారీచేశారు. దీంతో ఉమ్మడి నల్గొండ, గుంటూరు జిల్లాల ప్రయాణికులు ఆందోళనలు చేపట్టారు. అప్పటి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా రైల్వే బోర్డు అధికారులను కలిసి విన్నవించడంతో ఏడాది క్రితం రైళ్లకు స్టాప్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ఏడాది పాటు రైళ్లను నిలిపేందుకు ఆదేశాలు ఇవ్వడంతో ఆ సమయం ఈ నెల 19తో ముగియనుంది. ఆ రోజు నుంచి విశాఖ, నారాయణాద్రి, చెన్నై ఎక్స్‌ప్రెస్‌లకు రైల్వే ఐఆర్‌సీటీసీ అధికారులు మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల స్టేషన్‌లకు రిజర్వేషన్లు నిలిపివేశారు. విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలుకు నల్గొండలో కూడా స్టాప్ ఎత్తివేశారు. తిరుపతి వెళ్లే మిర్యాలగూడ డివిజన్ ప్రయాణికులు నల్గొండలో అర్ధరాత్రి 3 గంటలకు రైలు దిగి బస్సుల్లో రావాల్సిన పరిస్థితులు నెలకొంటుంది.

## ఆర్ఎంపిలకు గుర్తింపు హర్షణీయం

ఆదిలాబాద్, జూలై17 (ప్రజామంటలు):
రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను గుర్తించడం హర్షణీయమని ఆదిలాబాద్ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీముడు, నర్సిహులు పేర్కొన్నారు. ఆర్ఎంపిలు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రామాలకు వెళ్లి నేరుగా ప్రజలకు సేవచేస్తున్న వారిని గుర్తించడం హర్షణీయమని అన్నారు.
బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్లతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించడం శుభ పరిణామం అన్నారు. ఈ విషయమై సీఎంతో పాటు మంత్రులకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీపై రైతులకు తీరనున్న బెంగ

**నేడు బ్యాంక్ ఖాతాల్లో పడనున్న నగదు**

**లక్ష వరకు నేటి సాయంత్రానికి జమ**

**బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం**

**రైతులకు సందేశం ఇవ్వనున్న సిఎం రేవంత్**



హైదరాబాద్,జూలై17(ప్రజా మంటలు): రైతు రుణమాఫీ పథకంలో భాగంగా గురువారం సాయంత్రంలోపు రైతుల రుణ ఖాతాల్లో రూ.లక్ష వరకు డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి ప్రభుత్వం అడుగులు వేసింది. రాష్ట్రంలో 90 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. 70 లక్షల మంది రైతులకు రుణాలున్నాయి. వీరిలో 6.36 లక్షల మందికి రేషన్‌కార్డులు లేవు. వారికీ రుణమాఫీ వర్తిస్తుంది. రేషన్‌కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వమని కూడా స్పష్టం చేసింది. రుణమాఫీ జరిగే రైతులను రైతువేదికల వద్దకు తీసుకొచ్చి.. ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు వారితో ఆ సంతోషం పంచుకోబోతున్నారు. ఇందుకోసం జిల్లాల్లో పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రైతు రుణమాఫీకి సంబంధించి సచివాలయంలో రెండు ఉమ్మడి జిల్లాలకు ఒక ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచుతాం. కలెక్టర్లకు ఏవైనా సందేహాలు వస్తే వారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలి. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా గురువారం సాయంత్రంలోపు రైతుల రుణ ఖాతాల్లో రూ.లక్ష వరకు డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చింది. అదేరోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబురాలు జరపాలని నిర్ణయించింది. వీటికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. కేవలం కుటుంబ వివరాలను గుర్తించడానికి మాత్రమే రేషన్‌కార్డు నిబంధన విధించినట్లు మంగళవారం కలెక్టర్లతో నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకం. దీని అమలుపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. ఏ ఒక్క రైతుకూ నష్టం జరగొద్దు. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్లు సమావేశం నిర్వహించాలి. అదేరోజు సాయంత్రం సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దు. గతంలో కొందరు బ్యాంకర్లు ఇలా చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మేమూ ఇప్పుడు అలాగే చేస్తాం అని సీఎం పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ల సదస్సులో ఆయన ఆదేశించారు. ఇదిలావుంటే గురువారం ఉదయం 10 గంటలకు ప్రజా భవన్ లేదా సెక్రెటరీయేట్‌లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు తదితరులు హాజరుకానున్నారు. లక్ష రూపాయల లోపు రైతు రుణమాఫీ అమలులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై బ్యాంకర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నారు. అక్ష రూపాయల లోపు రైతు రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో అన్ని మండల కేంద్రాలలో ఉన్న రైతు వేదికల్లో రైతుల సమావేశాలు జరగనున్నాయి. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులనుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సందేశం ఇవ్వనున్నారు. రాష్ట్రంలో రుణమాఫీ అమలులో భాగంగా తొలి విడతగా రూ.లక్ష మేర రుణాలున్న రైతుల ఖాతాల్లో గురువారం నగదు జమ జరగనుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద రుణమాఫీ లబ్దిదారులతో కలిసి సంబురాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



## ఆలయాల్లో తొలి ఏకాదశి రద్దీ

**వేకువ జామునుంచే భక్తుల రాక**

హైదరాబాద్,జూలై17(ప్రజా మంటలు): తొలి ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవ, వైష్ణవ ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. తెలంగాణలోని ధర్మపురి, వేములవాడు, కొమురవెల్లి, యాదాద్రి వంటి ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి నెలకొంది. బుధవారం తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో పలు ఆలయాలకు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలో దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ దైవ స్మరణలో నిమగ్నమవుతారు. అటు ఎపిలోనూ ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీశైలం మల్లన్న, విజయవాడ కనకదుర్గ, సింహాచలం వంటి పుణ్య క్షేత్రాలకు భక్తులు చేరుకుని దర్శించు కున్నారు.కాగా ఏకాదశి సందర్భంగా రెండు రాష్టాల్లోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశారు. భక్తుల రద్దని దృష్టిలో పెట్టుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.



## చురుకుగా మహా గణపతి పనులు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

హైదరాబాద్,జూలై17(ప్రజా మంటలు): ఖైరతాబాద్ మహా గణపతి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ఈ ఏడాది గణేళిష్ నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మహా గణపతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైరతాబాద్ గణేళిష్ ఉత్సవ సమితికి స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు. ఖైరతాబాద్ గణేళిష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రెండు కమిటీ ఆలోచనలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. అందరూ ఉత్సవ కమిటీ సభ్యులేనని దానం నాగేందర్ అన్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజుల్లో గిన్నిస్ రికార్డ్సలోకి ఎక్కబోతున్నామని.. దీనిని బాధ్యతగా భావించి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మా మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని తెలిపారు. అడ్‌హాక్ పేరుతో ఖైరతాబాద్ గణేళిష్ కొత్త ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. డొనేషన్స్ నుంచి వచ్చే డబ్బును రోజూ డిస్‌ప్లే చేస్తామన్నారు. విద్యా, ఆర్థిక స్థోమత లేని వారికీ సహాయం అందిస్తామన్నారు. మల్టి పర్పస్ కమ్యూనిటి హాల్ కట్టబోతున్నామని దానం నాగేందర్ వెల్లడించారు. ఇక్కడ ఖైరతాబాద్ వాసులు నామినల్ ఫీ కట్టి హాల్‌ను వినియోగించు కునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అడహక్ కమిటీకి తాను అధ్యక్షుడిగానూ.. రాజ్ కుమార్ చైర్మన్ గానూ ఉంటారని తెలిపారు. అడ్ హాక్ ఉత్సవ్ కమిటీలో 100 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కమిటీ సభ్యులకు ఐడి కార్డు ఉంటుందని వెల్లడించారు. ఉత్సవ కమిటీ సభ్యులంతా సమానమేనన్నారు. ఖైరతాబాద్ గణేళిష్ ఉత్సవ్ కమిటీ , శ్రీ గణేళిష్ ఉత్సవ్ కమిటీ మధ్య విభేదాల నేపథ్యంలో అడ్ హాక్ పేరుతో కొత్త కమిటీ ఏర్పాటు చేశామని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఇక ఖైరతాబాద్ గణేళిషుని వద్ద ప్రతి రోజూ ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. పోలీసులు, మీడియా వలంటీర్స్‌కు భోజనాలను ఏర్పాటు చేస్తామన్నారు. బోనాల ఫెస్టివల్ తర్వాత ధూప దీపాలకు నోచుకోని అన్ని టెంపుల్స్‌కి కమిటీలు ఏర్పాటు చేయబోతున్నామని దానం నాగేందర్ వెల్లడించారు.

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

**అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం**

**రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**



సంగారెడ్డి, జూలై17(ప్రజా మంటలు): పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్ం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హమీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

## నిజామాబాద్‌లో బ్యాంక్ మేనేజర్ మోసం

**ఖాతాదారుల పేరుతో రుణాలు తీసి డ్రా - 5కోట్ల వరకు మోసం చేసి పరార్**

నిజామాబాద్, జూలై17(ప్రజా మంటలు): నిజామాబాద్ జిల్లా కేంద్రంగా భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఖాతాదారుల డబ్బులను లాగేసుకున్న ఓ బ్యాంక్ మేనేజర్ ఉడాయించాడు. దాదాపు ఐదుకోట్ల వరకు ఖాతాల్లో ఉన్న నగదును లాగేసుకున్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్‌లోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని తెలిసింది. ప్రైవేటు వ్యక్తుల పేరిట రూ.కోట్లల్లో స్కాం చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు గుర్తించిన లెక్కల ప్రకారం 42 మంది ఖాతాల్లో రూ.5 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. శివాజీ నగర్ బ్యాంకులో పని చేస్తున్న బ్యాంక్ మేనేజర్ అజయ్ ..ముద్ర, బిజినెస్, పర్సనల్, విద్యా, ఓ.డి. రుణాల పేరుతో ఖాతాదారుల పేర్లతో రుణాలు తీసుకున్నాడు.అయితే వాటిని లబ్దిదారుల ఖాతాకు కాకుండా నేరుగా తన ఖాతాలకు మళ్లించాడు. ఆ తర్వాత పలువురికి ఈఎంఐ చెల్లించాలని బ్యాంకు నుంచి వారి ఫోన్లకు సందేశాలు వెళ్లాయి. దీంతో పాటు మరి కొందరు డిఫాల్టర్ అయ్యారు. బాధితులు బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా స్కాం జరిగిన విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై అప్రమత్తమైన యూనియన్ బ్యాంక్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. బాధితులను పిలిపించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం స్కాంకు పాల్పడిన సదరు అధికారి అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు అధికారులు ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. అజయ్ గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వాడుగా గుర్తించారు. అతని కోసం గాలిస్తున్నారు.

## నటుడు నారాయణమూర్తికి అస్వస్థత

**నిమ్స్‌కు తరలించి చికిత్స**



హైదరాబాద్,జూలై17(ప్రజా మంటలు): దర్శక నటుడు, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో ఆర్ నారాయణమూర్తికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయగా.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు స్పష్టం చేశారు.బుధవారం ఉదయం ప్రసాద్ ల్యాబ్స్ లో ఆర్ నారాయణమూర్తి ఓ ప్రెస్ మీట్ కు హాజరయ్యారు. ఆ ప్రెస్ మీట్‌లో నారాయణమూర్తి ఏమీ మాట్లాడలేకపోయారు. తనకు చాలా నీరసంగా ఉందని.. కళ్లు తిరుగు తున్నాయని నారాయణమూర్తి చెప్పారు. దీంతో ఆయన పక్కనే ఉన్నవారు నారాయణమూర్తిని వెంటనే నిమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. నారాయణమూర్తికి 2 నెలల క్రితమే గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. గుండె నాళాల్లో బ్లాకులు ఉండటంతో బైపాస్ సర్జరీ చేశారు. అప్పటి నుంచి గతంతో పోల్చితే కాస్త మెత్తగానే ఉంటున్నారు.

## గందరగోళంగా రుణమాఫీ గైడ్‌లైన్స్

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్,జూలై17(ప్రజా మంటలు): రుణమాఫీపై గైడ్‌లైన్స్ గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీకి ఇన్ని ఆంక్షలు ఎందుకు పెట్టారని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఒకే విడతలో రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. రైతులందరికీ అందరికీ ఒకే విడతలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీపై రేవంత్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. కరోనా విపత్తులోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు. ఏదో కొంతమందికి రుణమాఫీ చేసి సంబరాలు చేసేందుకు సిద్ధపడకండి అని హితవు పలికారు. పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు వేయాలని.. లేకపోతే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసినట్లే అని అన్నారు. పాస్‌బుక్ ప్రామాణికం అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆంక్షలను చెప్పలేదని, మేనిఫెస్టోలో పెట్టలేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com